www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 17 ఏప్రిల్ 2024 · 8 పేజీలు

తూర్పుగోదావరి · కాకినాడ · కోనసీమ

న్యాయం @ 28 ఏళ్లు

- ఎట్టకేలకు శిరోముండనం కేసులో తీర్పు
- ఎంఎల్‌సి తోటకు 18 నెలల జైలు, జరిమానా
- మరో 8 మందికీ ఇదే తీర్పు అమలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్రంలో సంచలనం సష్టించిన వెంకటాయపాలెం శిరోముండనం కేసులో నేరం రుజువు కావడంతో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులుకు విశాఖపట్నంలోని ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక న్యాయస్థానం 18 నెలల జైలు, జరిమానా విధిస్తూ మంగళవారం తుది తీర్పును వెలువరించింది. దీంతో 28 ఏళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న దళితులకు ఊరట లభించింది. 1996 డిసెంబరు 20న అప్పటి రామచంద్రపురం ఎంఎల్‌ఎగా ఉన్న తోట త్రిమూర్తులు ఐదుగురు దళిత యువకులను శిక్షించారు. ఎన్నికల్లో తనకు సహకరించలేదని కక్షతో దళిత యువకులు దడాల వెంకటరత్నం, కోటి చినరాజు, చల్లపూడి పట్టాభి, కనికెళ్ల గణపతి, పువ్వుల వెంకటరమణలను చిత్రహింసలకు గురిచేశారు. కోటి చినరాజు, దడాల వెంకటరత్నంలకు శిరోముండనం చేయించారు. అప్పట్లో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై అప్పటి ఎస్‌పి త్రిపాఠి ఆధ్వర్యంలో ద్రాక్షారామం ఎస్‌ఐ సన్యాసిరావు తోట త్రిమూర్తులు, తదితరులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసును నమోదు చేశారు. ఎంఎల్‌ఎగా ఉండగానే ఆయన్ని అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. బెయిల్ రాకపోవడంతో 87 రోజుల పాటు ఆయన జైలు శిక్ష అనుభవించారు. అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చిన త్రిమూర్తులు ఈ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నాలుచేశారు. 148 సార్లు వాయిదాలు వేయించుకోగలిగారు. అధికార పార్టీలో కొనసాగిన తోట త్రిమూర్తులు ఈ కేసును ఇప్పటివరకు 28 ఏళ్ల పాటు సాగదీయించారు. ఒకానొక సమయంలో బాధితులు అసలు ఎస్‌సిలే కాదంటూ కొత్త వివాదాలను సైతం సృష్టించారు. ఎట్టకేలకు విశాఖ ప్రత్యేక న్యాయస్థానం దీనిపై మంగళవారం తుది తీర్పు వెలువరించడంతో తోట త్రిమూర్తులుకు 18 నెలల పాటు శిక్ష ఖరారు చేశారు. దీంతో పాటుగా మొత్తంగ రూ.3.78 లక్షల వరకూ జరిమానా విధించారు. ఈ కేసులో బాధితులైన ఐదుగురిలోనూ పువ్వల వెంకటరమణ ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు.

శిరోముండనం బాధితులు(ఫైల్)

రామచంద్రపురంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

వైసిపికి ఎదురుదెబ్బ
రెండు నియోజకవర్గాలపై ప్రభావం

తోట త్రిమూర్తులుకు జైలుశిక్ష విధించడంతో వైసిపికి ఎన్నికల ముందే ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే దళితుని హత్య చేసి మృతదేహాన్ని డోర్‌డెలివరీ చేసిన ఎంఎల్‌సి అనంతబాబు కేసు ఆ పార్టీకి దళితులను దూరం చేసింది. 28 ఏళ్లుగా నిందితుడిగా ఉన్న శిరోముండనం కేసులో ప్రధాన నిందితుడు తోట త్రిమూర్తులను పార్టీలో చేర్చుకోవడమే కాక ఎంఎల్‌సి పదవి ఇవ్వడం, ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలకు మండపేట నియోజకవర్గం ఎంఎల్‌ఎ టికెట్ కేటాయించింది. ఇప్పుడు కోర్టు తీర్పుతో ఆ పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు తోట త్రిమూర్తులకు ఎంఎల్‌సి 2లో..

నిబంధనలు బేఖాతరు

ఇంటర్మీడియట్ విద్యార్థులే లక్ష్యం
నీట్, జెఇఇ మెయిన్స్ పేరుతో అడ్డగోలు దోపిడీ
ఉదాసీనంగా ఇంటర్ బోర్డు అధికారులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కార్పొరేట్ కళాశాలలు, కోచింగ్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలను తిలోదకాలిస్తున్నాయి. ఇంటర్ విద్యార్థులే లక్ష్యంగా అడ్డగోలు దోపిడీకి తెరలేపుతున్నాయి. తల్లిదండ్రులను మభ్యపెట్టి ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ.1 లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకూ వసూలు చేస్తున్నాయి. 'నీట్', జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ ప్రవేశ పరీక్షల కోసం ఏటా రూ.100 కోట్ల వ్యాపారం జరుగుతోంది. అధిక శాతం కేంద్రాలకు ఎటువంటి అనుమతులూ లేవని తెలుస్తోంది. నీట్, జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇచ్చే ప్రైవేట్ కోచింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ అనుమతులు లేకుండానే శిక్షణ సంస్థలను పెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రూ.లక్షల్లో దోచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అనధికార కోచింగ్ సెంటర్లను కట్టడి చేయడంలో అధికారులు వెకకబడుతున్నారు. నగరంలోనే ఏటా ఐదు వేల మందికి పైగా వివిధ కేంద్రాల్లో శిక్షణ తీసుకుంటున్నారని సమాచారం. ఒక్కో విద్యార్థికి రూ.2 లక్షల చొప్పున ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం రూ.100 కోట్ల వ్యాపారం నడుస్తున్నట్టు తెలుస్తోంది.

ఒక్కో విద్యార్థి ఫీజు రూ.2 లక్షలకు పైనే..

నీట్, జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ ప్రవేశ పరీక్షల కోచింగ్ సెంటర్ల యాజమాన్యాలు ఏడాదికి ఒక్కో విద్యార్థి వద్ద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేస్తున్నాయి. ఆ సెంటర్లలో నిష్ణాతులైన బోధనా సిబ్బందిని నియమించడం లేదు. పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారిని అధ్యాపకులుగా నియమించి బోధన మమ అనిపిస్తున్నారు. అత్యధిక ర్యాంకులకు కేరాఫ్ తమ సంస్థనే అని కొన్ని కోచింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రచారం చేస్తున్నప్పటికీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ర్యాంకుల మాట అటుంచి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో కూడా ఉత్తీర్ణులు కాని విద్యార్థులు ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అనధికారికంగా కొనసాగే కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు, పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. అదే విధంగా కొన్ని వసతి గృహాల్లో సౌకర్యాలు అధ్వానంగా ఉన్నాయి. ఇరుకైన అద్దె భవనాల్లో వసతి గృహాలు కొనసాగుతున్నాయి. వెలుతురు, గాలి లేని గదుల్లో సామర్థ్యానికి మించి విద్యార్థులను ఉంచుతున్నారు. విద్యార్థులు స్నానం చేయాలన్నా, టాయిలెట్‌కు వెళ్లాలన్నా గంటల తరబడి వేచి ఉండాల్సిన 2లో..

ఇఎపి సెట్‌కు 3.54 లక్షల మంది దరఖాస్తు

సెట్ ఛైర్మన్, జెఎన్‌టియుకె విసి ప్రసాదరాజు

ప్రజాశక్తి-కాకినాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నేతత్వంలో జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎపి ఇఎపిసెట్)-2024కు సోమవారం వరకూ 3,54,235 మంది దరఖాస్తు చేసుకున్నారని సెట్ ఛైర్మన్, జెఎన్‌టియుకె విసి జివిఆర్.ప్రసాదరాజు తెలిపారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 2,68,309 మంది దరఖాస్తు చేసుకోగా అగ్రికల్చర్, ఫార్మశీ విభాగాలకు 84,791మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. రెండు విభాగాలకు 1,135 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 47, హైదరాబాద్‌లోని ఎల్‌బి నగర్, సికింద్రాబాద్‌లో రెండు సెంటర్లు మొత్తం 49 రీజనల్ సెంటర్లలో ఎపి ఇఎపిసెట్ పరీక్షలను నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. సెట్ కన్వీనర్ కె.వెంకటరెడ్డి మాట్లాడుతూ పరీక్షల షెడ్యూల్ ప్రకారం అగ్రికల్చర్, ఫార్మశీ విభాగాలకు మే 16 నుంచి మే 17వరకూ, ఇంజినీరింగ్ విభాగానికి మే 18 నుంచి 22 వరకూ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది విద్యార్థులు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకోవడంతో మే 23న కూడా పరీక్ష నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు రూ.500 అపరాధ రుసుంతో ఏప్రిల్ 30వరకూ, రూ.1000 అపరాధ రుసుంతో మే 5వరకూ, రూ. 5వేలు అపరాధ రుసుంతో మే 10వరకూ, రూ.10వేలు అపరాధ రుసుంతో మే 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. విద్యార్థులకు ఎటువంటి సందేహాలు ఉన్నా https://cets.apsche.ap.gov.in వెబ్‌సైట్‌లో లేదా 0884-2359599, 0884-2342499 నెంబర్లు, helpdeskapeapcet@apsche.org మెయిల్‌ను సంప్రదించాలన్నారు.

కార్టూ'నిజం'

18న రాజమండ్రిలో సిఎం రోడ్‌షో

నగరంలో 22 వార్డుల మీదుగా సాగనున్న పర్యటన
ఏర్పాట్లపై ముఖ్య నేతలతో ఎంపీ భరత్ సమీక్ష

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు షో ఈ నెల 18న రాజమండ్రి రూరల్ వేమగిరికి చేరుకోనుందని ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. మంగళవారం ఎంపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. సిఎం రోడ్ షో 16నే కొనసాగాల్సి ఉందన్నారు. రాయి దాడి నేపథ్యంలో 18వ తేదీకి మారిందన్నారు. రావులపాలెం నుంచి రాజమండ్రి రూరల్ వేమగిరికి ఆ రోజు మధ్యాహ్నం12.30 గంటలకు సిఎం కాన్వాయ్ వచ్చే అవకాశం ఉందన్నారు. భోజనం అనంతరం కొద్దిసేపు పార్టీ ముఖ్య నేతలతో ఆయన మాట్లాడతారన్నారు. 3.30 గంటల ప్రాంతంలో రోడ్డు షో కొనసాగిస్తారన్నారు. వేమగిరి మీదుగా బొమ్మూరు జంక్షన్ వద్ద ప్రజలకు అభివాదం చేసి, అక్కడ నుంచి నగరంలోని మోరంపూడి జంక్షన్ ఎంపీ కార్యాలయం మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్, తాడితోట జంక్షన్, హుకుంపేట జంక్షన్, అశోకా థియేటర్, ఆజాద్ చౌక్ మీదుగా గాంధీ బొమ్మ సెంటర్, దేవీ చౌక్, స్థానిక గోకవరం బస్టాండు, ఆర్యాపురం, అఖిరా జంక్షన్, మూలగొయ్యి, సీతంపేట, పేపర్ మిల్లు, మల్లయ్యపేట, గామన్ బ్రిడ్జి ఎక్కి దివాన్ చెరువు మీదుగా కాకినాడ వెళ్తారన్నారు. పార్టీ ముఖ్య నేతలు, వార్డు ఇన్చార్జులు, పరిశీలకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, రాజమండ్రి లోక్‌సభ వైసిపి అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, బిసి జెఎసి ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, పార్టీ అబ్జర్వర్ రావిపాటి రామచంద్రరావు, వార్డు ఇన్చార్జులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.

సిఎం జగన్ రోడ్‌షోను జయప్రదం చేయాలి

సమావేశంలో మంత్రి వేణు, ఎంపీ భరత్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఈ నెల 18న రాజమండ్రి వస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలకాల్సిందిగా మంత్రి, వైసిపి రాజమండ్రి రూరల్ అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, ఎంపీ, వైసిపి సిటీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ కోరారు. మంగళవారం నగరంలోని విఎల్.పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 18న మధ్యాహ్నం నుంచి రాజమండ్రి రూరల్, అర్బన్ పరిధిలో కొనసాగే 'మేమంతా సిద్ధం' కార్యక్రమంలో భాగంగా సిఎం జగన్ రోడ్ షో రూట్ మ్యాప్‌ను మంత్రి, ఎంపీ మీడియాకు వివరించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా మనోధైర్యంతో ముందుకు సాగుతున్న జన నేత జగన్మోహన్ రెడ్డికి ప్రజల సంపూర్ణ ఆశీస్సులు, మద్దతు అందజేయాలన్నారు. రీజనల్ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డి, సిఎం పర్యటనా ఏర్పాట్లను పర్యవేక్షించే తలశిల రఘురామ్ ఫిక్స్ చేసిన రూట్ మ్యాప్ ప్రకారం.. రావులపాలెం ఈతకోట నుంచి పొట్టిలంక మీదుగా మోరంపూడి జంక్షన్ ఎడమ వైపునకు తిరిగి తాడితోట, చర్చి పేట, ఆజాద్ చౌక్, దేవీ చౌక్, మున్సిపల్ కార్యాలయం, ఆర్యాపురం జంక్షన్, మల్లయ్యపేట, కాతేరు మీదుగా నేషనల్ హైవేకు చేరుకుంటారని తెలిపారు. రాజమండ్రి రూరల్, అర్బన్ నియోజకవర్గాల నుంచి విశేష సంఖ్యలో ప్రజలు తరలివచ్చి జన నేతకు మద్దతు తెలపాల్సిందిగా కోరారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రీ చేయని సంక్షేమ పాలన, సిఎం జగన్ చేసి చూపించారన్నారు. ప్రజాదరణ పొందిన జగన్మోహన్ రెడ్డిపై చెడు చేయడానికి దుష్ట శక్తులు కుట్ర పన్నాయని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, పార్టీ అబ్జర్వర్ రావిపాటి రామచంద్రరావు, నందెపు శ్రీనివాస్, వాసంశెట్టి గంగాధర్, కడియాల శ్రీను, నగర మహిళా విభాగం అధ్యక్షురాలు మార్తి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల శిక్షణకు గైర్హాజరైన 73 మందికి నోటీసులు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు సోమవారం నిర్వహించిన తొలి విడత శిక్షణా తరగతులకు 73 మంది గైర్హాజరయ్యారని, వారు ఏప్రియల్ 18వ తేదీ మధ్నాహ్నం మూడు గంటలకు వ్యక్తిగతంగా హాజరై రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధులు నిర్వహించే క్రమంలో జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి ఉద్యోగులు ఖచ్చితంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాల్సి ఉందన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో సోమవారం నిర్వహించిన పిఒ, ఎపిఒల తొలి శిక్షణా తరగతులకు 73 మంది హాజరు కాలేదన్నారు. వారు ఏప్రియల్ 18వ తేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు కలక్టరేట్‌కు వచ్చి కలెక్టర్ ముందు వ్యక్తిగతంగా హాజరై ఎందుకు హాజరు కాలేదో వ్యక్తిగత వివరణ ఇవ్వాలన్నారు.

ఘనంగా కందుకూరి జయంతి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని కందుకూరి విగ్రహాలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి పూలమాలలు వేసి పుష్పమాలాంకృతులను చేశారు. చిన్ననాటి నుంచి ఆయనకు అలవడిన స్వాభావిక లక్షణాలైన కార్యదీక్ష, సాహసం, విజ్ఞాన తృష్ణ ఆయనలో విప్లవాత్మకమైన మార్పుని తెచ్చాయని తెలిపారు. ఈ కళాశాల ద్వారా నేడు వేలమంది విద్యార్థినులు చదువుకుంటున్నారంటే కేవలం ఆ పుణ్య దంపతుల సంకల్పబలం వల్ల మాత్రమేనన్నారు. వారి కృషిని, త్యాగాన్ని మదిలో నిలుపుకుని వారి ఆశయాలకోసం ప్రతీ విద్యార్థిని శ్రమించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ వేడుకలో భాగంగా, ఎండల తీవ్రతని తట్టుకునేలా అందరికీ చల్లని మజ్జిగను పంచడమైనది.

రాజానగరంలో దొంగ ఓట్లపై ఫిర్యాదు

ప్రజాశక్తి-రాజానగరం

నియోజకవర్గంలో సుమారు 20 వేల దొంగ ఓట్లు ఉన్నాయని జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ తహశీల్దార్ షేక్ అబ్దుల్ రెహమాన్‌కు సోమవారం దొంగ ఓట్లు వివరాలతో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే ఇంటి నెంబర్ లేకుండా 2500 ఓట్లు, ఒకే వ్యక్తికి రెండు ఓట్లుగా ఉన్నవి సుమారు ఐదు వేలు ఇలా వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, రెవెన్యూ అధికారులను భయపెట్టి అధికార పార్టీ నాయకులు నమోదు చేశారని ఆరోపించారు. దొంగ ఓట్లు వేసుకోవచ్చునన్న ధీమాతో రాష్ట్రంలో 175 స్థానాలకు 175 స్థానాలు గెలుస్తామని చెప్పారన్నారు. ఓట్లు వేసినప్పుడు చూపుడు వేలిపై వేసే సిరా ముద్రను చెరిపేందుకు ప్రత్యేకమైన ద్రవం తీసుకుని వచ్చి గ్రామాల్లో పంచారని వీటిని త్వరలోనే బయటపెడతామన్నారు. ఆయన వెంట కుర్రే శ్రీను, తోట రామకృష్ణ, అడపా శ్రీనివాస్ పాల్గొన్నారు.

తోటకు జైలుశిక్షపై హర్షం

ప్రజాశక్తి - నిడదవోలు, కడియం

సంచలనం రేపిన దళితుల శిరోముండనం కేసులో ప్రస్తుత వైసిపి ఎంఎల్‌సి, మండపేట అసెంబ్లీ అభ్యర్థి తోట త్రిమూర్తులు మరో ఐదుగురికి 18 నెలలు జైలు శిక్ష విధించడంపై కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. వెంటనే తోట త్రిమూర్తులను వైసిపి నుంచి బహిష్కరించి ఎంఎల్‌ఎగా పోటీ చెయ్యకుండా చర్యలు తీసుకుని సిఎం జగన్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత యువకుడు సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైసిపి ఎంఎల్‌సి అనంత బాబుపై చర్యలు తీసుకుని దళితులపై ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని రాంబాబు డిమాండ్ చేశారు.

తోట త్రిమూర్తులకు జైలు శిక్ష విధించడం పట్ల కడియంలో పలు దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. రిపబ్లిక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నక్కా వెంకటరత్నరాజు, నాయకులు కోణాల లాజరు ఒక ప్రకటన విడుదల చేశారు.

పలుచోట్ల జోరుగా అభ్యర్థుల ప్రచారం

వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు మంగళవారం ఆయా నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం చేశారు. ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

చాగల్లు నేలటూరులో ఇంటింటికీ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో అభ్యర్థి అరుగుల అరుణ్ కుమారి మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కేంద్రంలోని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాహుల్ గాంధీ ప్రధాని చేయడం కోసం అందరూ కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ వస్తే రైతులకు రుణమాఫీ, ఎల్‌కెజి నుంచి పీజీ వరకూ ఉచిత విద్య ప్రవేశ పెడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ గెడ్డం సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొణిదల శ్రీనివాస్, బొణిగే రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాలకుర్తి ప్రభాకర్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ రమణ మూర్తి, హ్యూమన్ రైట్స్ చైర్మన్ పట్నాల శ్రీనివాస్, రిటైర్డ్ ఎల్‌ఐసి మేనేజర్ మట్టా రవి కుమార్, మాకా నాగాంజనేయులు, ఎం.సత్యనారాయణ. నల్లి రాజు పాల్గొన్నారు.

చాగల్లులో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అరుణ కుమారి

ఉండ్రాజవరం బిఎస్‌పి నిడదవోలు ఎంఎల్‌ఎ అభ్యర్థి గుమ్మాపు చిత్రసేన్ ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భాగంగా మండలంలోని మోర్త గ్రామంలో ఆయన మంగళవారం పర్యటించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు ఎటువంటి నిధులు ఇవ్వకపోగా, కేంద్ర ఆర్థిక సంఘం నుండచి వచ్చిన రూ.లక్షలను దారి మళ్ళించి, తన ప్రభుత్వ పతకాలకు వాడుకుందన్నారు. దీని వల్ల గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన జరగలేదన్నారు. గ్రామాల్లో సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేవన్నారు. పంచాయతీలు కరెంటు బిల్లులు కట్టుకొనే స్థితిలో కూడా లేవన్నారు. సిబ్బంది కి జీతాలిచ్చే పరిస్థితి లేదని చిత్రసేను విమర్శించారు.ఓటర్లు ఆలోచించి నిర్ణయం తీసుకుని పని చేసే అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఆయన వెంట నల్లి రమేష్, మద్రి మహాలక్షముడు, కప్పల ఇశ్రాయిల్, చిన్నం వెంకటేశ్వర రావు, మోర్త చింతరాజు పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో బిఎస్‌పి అభ్యర్థి చిత్రసేన్ ప్రచారం

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక 37, 47, 48 డివిజన్లకు చెందిన పలువురు మంగళవారం టిడిపిలో చేరారు. వారందరికీ టిడిపి రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, పార్టీ నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు తదితరులు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం వారు మట్లాడుతూ పార్టీలో చేరిన వారు త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చేందుకు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, దగ్గుబాటి హితేష్ చెంచురామ్, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు వై.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫొటో ప్రదర్శనను పరిశీలిస్తున్న అధికారులు

ఉత్సాహంగా ఫొటో ప్రదర్శన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరంలోని ఆల్కట్ గార్డెన్స్‌లోని యూనియన్ బ్యాంక్ గ్రామీణాభివృద్ధి సంస్థలో సోమవారం 'మన గోదావరి' అనే అంశంపై ఫొటో ప్రదర్శన నిర్వహించినట్లు సంస్థ డైరెక్టర్ తాడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ శిక్షణలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఫొటోగ్రఫీ ట్రైనీస్ చిత్రీకరించిన చాయ చిత్రాలను ఈ ప్రదర్శనలో ఉంచుతామని తెలిపారు. ఈ ప్రదర్శనకు అందరూ ఆహ్వానితులేని అందరూ ప్రదర్శనను తిలకించాలని శ్రీనివాసరావు తెలిపారు.

రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఏప్రియల్ 18 నుంచి ఏప్రియల్ 25 వరకు (ఏప్రియల్ 21 ఆదివారం మినహా) ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జెసి ఎన్.తేజ్ భరత్ తెలిపారు. మంగళవారం ఆయన తన ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్ఒ కార్యాలయం వద్ద 100 మీటర్ల వరకూ 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు, పోటీలో నిలబడే అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు ఐ.సాయి బాబా, వైవికె.అప్పారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి గట్టెం సత్యనారాయణ, కాంగ్రెస్ బి.మురళీధర్, బిజెపి టి.కోటేశ్వర రావు పాల్గొన్నారు.

18న శ్రీనివాస్ నాయుడు నామినేషన్

ప్రజాశక్తి - నిడదవోలు

వైసిపి నిడదవోలు అసెంబ్లీ అభ్యర్థిగా ఈ నెల 18వ తేదీ ఉదయం నామినేషన్ దాఖలు చేయనున్నట్ల ఎంఎల్ఎ శ్రీనివాస్ నాయుడు మంగళవారం తన పార్టీ కార్యాలయంలో తెలిపారు. నామినేషన్ ప్రక్రియకు నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఉదయం 9 గంటలకు తన పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయల్దేరికార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయినీడి పుల్లారావు, పురుషోత్తపల్లి సొసైటీ అధ్యక్షుడు సుంకవల్లి శ్రీహరి, ముదునూరి జగదీష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

28 ఏళ్ల తర్వాత

(మొదటి పేజీ తరువాయి)

పదవి ఇవ్వొద్దని పలు దళిత సంఘాలు గవర్నర్‌కు ఫిర్యాదు చేశాయి. ఈ సమయంలో గవర్నర్ ఆ ఫైలును వెనక్కి తిప్పి పంపించారు. అయితే జగన్ పట్టుబట్టి మరీ తోట త్రిమూర్తులకు ఎంఎల్‌సి పదవిని కట్టబెట్టారు. అప్పటినుంచి రామచంద్రపురం నియోజవర్గంలో దళితులు వైసిపిపై కొంత అసంతృప్తికి లోనయ్యారు. అదే సమయంలో అనంతబాబు ఉదంతం వెలుగులోకి రావడంతో దళితులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం 28 ఏళ్లుగా శిరోముండనం కేసు నుంచి తప్పించుకు తిరుగుతున్న తోట త్రిమూర్తులుకు, అతని అనుచర గణానికి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో వైసిపి పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థిగా తోటను కొనసాగిస్తున్న లేక పార్టీ అభ్యర్థిని మారుస్తారా అనే చర్చ సర్వత్రా సాగుతుంది. కోర్టు తీర్పును కాదని నేరస్తులకే టికెట్ ఇచ్చిన నేపథ్యంలో మండపేట నియోజకవర్గంలోనూ అతని సొంత నియోజకవర్గమైన రామచంద్రపురం నియోజకవర్గంలోనూ దళితులు వైసిపిని తీవ్రంగా వ్యతిరేకించే అవకాశం ఉంది. ఈ రెండు నియోజకవర్గాల్లో ఫలితాన్ని నిర్దేశించేది ఎస్‌సి ఓటర్లే కీలకం కావడంతో వైసిపి అధిష్టానం ప్రకటన కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. పార్టీ అధినాయకుడు మొండి పట్టుదలతో నేరస్తులకు సీట్లు కేటాయించి రెండు నియోజకవర్గాల్లోనూ దళితుల ఓట్లకు దూరమవుతారా? లేక సీటు వేరే అభ్యర్థికి మార్చి కోర్టు తీర్పును గౌరవించి దళితుల ఓట్లను కైవసం చేసుకుంటారో అనేది ప్రస్తుతం నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. ఒకవైపు వైసిపి ప్రభుత్వానికే కాకుండా మరోవైపు తోట త్రిమూర్తులు రాజకీయ భవిష్యత్తును అయోమయంలోకి నెట్టేసే ప్రమాదమూ లేకపోలేదు.

నిబంధనలు బేఖాతరు

(మొదటి పేజీ తరువాయి)

దుస్థితి నెలకొందని వాపోతున్నారు.

అధికారుల చర్యలేవీ...?

నీట్, జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ కోచింగ్ కేంద్రాల నిర్వాహకులు నగరంలో భనాలను అద్దెకు తీసుకుని ఆకర్షణీయమైన కటౌట్స్‌తోపాటు, కరపత్రాలు, పోస్టర్లతోపాటు ప్రసార మాధ్యమాల ద్వారా నీట్, జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ ప్రవేశ పరీక్షల్లో అత్యధిక ర్యాంకులు సాధించినట్లు ప్రచారం చేసుకుంటున్నాయి. కొన్ని గుర్తింపులేని వివిధ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలతో ఒప్పందం చేసుకొని కోచింగ్ ఇస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇలాంటివి జిల్లా కేంద్రాల్లో పదికి పైగా కోచింగ్ కేంద్రాలు ఉన్నాయని సమాచారం. ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు కోచింగ్ సెంటర్ల తనిఖీలకు వెళ్లినప్పుడు అనేక అవకతవకలు వెలుగుచూస్తున్నాయి. అయినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

క్రైం వార్తలు

తనిఖీల్లో రూ.లక్ష స్వాధీనం

ప్రజాశక్తి -దేవరపల్లి

ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహిస్తుండగా పరిమితికి మించి డబ్బు ఉండటంతో రూ.లక్ష స్వాధీనం చేసుకుని సీజ్ చేసి దేవరపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. యాదవోలు గ్రామానికి చెందిన బి.శివరామకృష్ణ యర్నగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడాలో సోమవారం రూ.4 లక్షల చెక్‌ను మార్చి వ్యాపారం నిమిత్తం రూ.మూడు లక్షలు చెల్లించి మిగిలిన రూ.లక్ష తన వద్దే ఉండటంతో యాదవోలు నిమ్మకాయ మార్కెట్ సమీపంలో తనిఖీల్లో అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

కొట్లాటపై రెండు గ్రూపులపై కేసుల నమోదు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రెండు వర్గాల మధ్య మాట తేడా రావడంతో ఘర్షణ దిగి ఒకరినొకరు కొట్టి గాయపరచుకున్న సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు వారు అందించిన వివరాలు ప్రకారం ఈనెల 14వ తేదీ ఆదివారం. బొబ్బర్లంక గ్రామానికి చెందిన జల్లి మోహన్ కుమార్ వర్గాలు రాజవరం గ్రామానికి చెందిన ఎలిపే సతీష్ కుమార్ వర్గాలు ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇరువర్గాల వారు రాజవరం సెంటర్ వద్ద ఘర్షణ బడి ఒకరినొకరు కవ్వింపు చర్యలకు పాల్పడి ఒకరినొకరు బలంగా కొట్టుకొన గాయపరచుకున్నారు . ఈ నేపథ్యంలో ఎలుపే సతీష్ కుమార్ కు మరియు జల్లి మోహన్ కుమార్ కు బలమైన గాయాలు అవ్వడంతో జల్లి మోహన్ కుమార్ కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి లో ఎలుపే సతీష్ కుమార్ రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి లో జాయిన్ అయ్యి చికిత్స పొందుతున్నారు . ఆసుపత్రి నుండి వచ్చిన సమాచారం మేరకు ఇరువురుపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ శ్రీనివాస్ తెలిపారు

మహిళా కో-ఆర్డినేటర్‌పై దాడి

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలో మహిళ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న శ్రీమతి ఖండవిల్లి దుర్గాదేవి పై ముగ్గురు యువకులు దాడి చేశారని, ఆపై చెప్పుతో కొట్టారంటూ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను టిడిపి బూత్ ఇంచార్జ్ గా పని చేస్తుండగా కొత్తగా జాయిన్ అయిన గడి జగన్, గడి గోవిందు, గోల్డుషాప్ మురళి అనే ముగ్గురు వ్యక్తులు దుర్మార్గంగా చేతులు వెనక్కువిరిచి మరి చెప్పుతో కొట్టి అవమానించినారనీ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసి రామచంద్రపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చలివేంద్రం ప్రారంభించిన బొందల శ్రీను

ప్రభుత్వాసుపత్రిలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-నల్లజర్ల

వేసవిలో ప్రభుత్వాసుపత్రికి వచ్చే ప్రజల దాహం తీర్చేందుకు ఆసుపత్రి ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినంద నీయమని నల్లజర్ల అంబేద్కర్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొందల శ్రీనివాసరావు అన్నారు. నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి ఆవరణలో అంబేద్కర్ యూత్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నల్లజర్ల మండలంలోని ఎన్నో గ్రామాల నుంచి వైద్యం కోసం ఎన్నో వ్యయప్రయాసల కోర్చి వచ్చే ఎంతోమంది రోగులకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. వైద్య సేవలందించే విషయంలో ఎప్పుడూ ముందువరుసలో నిలిచే నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి సిబ్బంది కోరిక మేరకు అంబేద్కర్ యూత్ ముందుకొచ్చి ఈ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. ఆసుపత్రి వైద్యాధికారులు డాక్టర్ తెల్లం గంగాధరరావు, డాక్టర్ మహ్మద్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు ప్రజలకు ఎంతో ఉపయోగకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పలివెల ప్రసాదరావు, అంబేద్కర్ యూత్ నాయకులు ప్రత్తి వినోద్ కుమార్, గుదే శ్రీనివాసరావు, కూరపాటి నాగరాజు, వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జి.వి.వి.ప్రసాద్, ఆసుపత్రి ఉద్యోగులు పాల్గొన్నారు.

రూరల్ అభివృద్ధికి కృషి చేస్తా : బాలేపల్లి

ప్రజాశక్తి-కడియం

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపిస్తే జక్కంపూడి రామ్మోహన్ రావు తరహాలోనే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ రూరల్ నియోజకవర్గ అభ్యర్థి బాలేపల్లి మురళీధర్ అన్నారు. మంగళవారం కడియం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జక్కంపూడి రామ్మోహనరావు హయాంలో రోడ్లు, పరిశ్రమలు అభివృద్ధి చెందా యన్నారు. ఆయన అనుయాయునిగా పని చేసిన తనకూ అభివద్ధిలో భాగస్వామ్యం ఉందన్నారు. కాంగ్రెస్ తనను గుర్తించి రూరల్ నియోజకవర్గం ఎంఎల్ఎ టిక్కెట్టు తనకు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గం ప్రజలు స్థానికతకు విలువ ఇచ్చి, హస్తం గుర్తుపై ఓటు వేసి, తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రుద్రరాజు గోపాలకృష్ణ, సిపిఐ రూరల్ మండల అధ్యక్షులు వి.కొండల రాజు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తాడాల కొండ రాజు, రూరల్ అధ్యక్షుడు చక్రవర్తి, సెక్రటరీ బండారు వెంకన్న, పిఎస్ఎన్.రాజు, ఉల్లిశెట్టి సత్తిబాబు పాల్గొ న్నారు.

సావరంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం

కడియం : కడియపు సావరం గ్రామంలో సచివాలయం- 2 పరిధిలో క్యాంప్ ఇన్‌ఛార్జి డాక్టర్ ఎన్.నాగ సాయి మౌర్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 264 మంది పేషెంట్లకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. 9 మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యశ్రీకి ఒకరిని రిఫర్ చేశారు. డాక్టర్ ఎం.మణి జ్యోత్స్న, ఆర్థోపెడీషియన్ డాక్టర్ కె.ప్రసాద్ జనరల్ సర్జన్ డాక్టర్ బి.చైతన్య శేఖర్, కడియం సిహెచ్‌సి ఆప్తాల్మిక్ టెక్నిషియన్ కె.రాజేష్ కంటి పరీక్షలు నిర్వహించారు. ఎంపిడిఒ జి.రాజ్ శిబిరాన్ని సందర్శించారు.

పదవతరగతి టిసి పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం మండలం, వెల్ల గ్రామానికి చెందిన మానేపల్లి కిరణ్‌కుమార్, తండ్రి: మానేపల్లి శ్రీనివాస్ పదవ తరగతి టీసీ పడిపోయినది. టిసి నెంబర్: 707971, ది.01-04-2024వ తేదీన వెల్ల గ్రామం నుండి రామచంద్రపురం సెంటర్‌కి జిరాక్స్ తీయించడానికి వెళ్తున్న సమయంలో మార్గ మధ్యంలో నా యొక్క పదవ తరగతి టీసి పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్: **మానేపల్లి కిరణ్‌కుమార్**
తండ్రి: శ్రీనివాస్, వెల్ల గ్రామం
రామచంద్రపురం మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 7671862585

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, త్యాజంపూడి వాస్తవ్యురాలు అయిన అంకెం వీరాస్వామి గారి భార్య అంకెం భవాని తెలియజేసుకొనునది.

నాకు **U6959223 (File No: VS1062835116720)** నంబరు గల పాస్‌పోర్టు కలదు. సదరు ఒరిజినల్ పాస్‌పోర్టు మరియు ఇతర జిరాక్స్ పత్రములు నా వ్యక్తిగత పనుల నిమిత్తం ది. 11-04-2024న యర్నగూడెం వెళ్లి వస్తుండగా మార్గ మధ్యంలో పడిపోయినవి. ఎంత వెతికినను దొరకలేదు. దొరికినవారు ఈక్రింది తెలియపరచిన అడ్రస్‌కు సమాచారం ఇప్పించండి.

అడ్రస్: **అంకెం గీతా భవాని**
భర్త: అంకెం వీరాస్వామి, డోర్ నెంబర్: 1-215
త్యాజంపూడి, దేవరపల్లి మండలం
తూర్పుగోదావరి జిల్లా, ఎపి-534305
సెల్: 9704262899

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 174 OF 2020

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman,
...DISPUTANT
VERSUS
Mr. Lakavath Satish, & 4 Others
To
Opponent No.3. Madakam Srinivasa Rao, S/o. Muthyalu, Age: 27 years, Occ: Police Constable-3140, OSD Office, Kothagudem, R/o. H.No. 1-20, Yatalakunta Village and Post, Sathupally Mandal, Khammam District.
Opponent No.4. Thati Sunil Kumar, S/o. Laxmi Narayana, Age: 28 years, Occ: Police Constable-3113, OSD Office, Kothagudem, R/o. H.No.1-76, Yatala kunta Village and Post, Sathupally Mandal, Khammam District.
Opponent No.5. Edula Krishnaiah, S/o. Nagaiah, Age: 44 years, Occ: SGT, MPPS, Annapureddypalli, Chandru gonda , Emp Id: 1616626, R/o. Ramasigaram Village and Post, Kukunoor Mandal, East Godavari District.
...OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs.1,68,000=00** against you and others and where as the above Arbitration/ Dispute is posted to 07-05-2024 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 62 OF 2022

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman,
...DISPUTANT
VERSUS
Mr. Bukya Ram Babu, & 6 Others
To
Opponent No.3. Kunjam Veeranjaneya, S/o. Krishna Madhava Rao, Age: 53 Years, Occ: SBH Manger Bhadrachalam, R/o.H.No.9-1-156, Ambedkar Colony, Palvancha Town & Mandal, Bhadradri Kothagudem District.507117
Opponent No.5. Guguloth Rathanlal, S/o. Lakya, Age: 37 Years, Occ: Tr. J.P.A KTPS, Palvancha, R/o.H.No.1- 40/1, Bhagyanagar Thanda Village, Singareni Mandal, Khammam District:507123
Opponent No.6. Paila Venkatesh, S/o. Rama Krishna Rao, Age: 30 Years, Occ: Head Cashier In SBH, Aswarao peta,Emp.Id.00650009, R/o. H.No.1-248, Rayudupalam, Sidda Nagar Road No.2, Ramanayyapeta, Kakinada Town & Mandal, East Godavari District.533005
...OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 1,32,061=00** against you and others and where as the above Arbitration/ Dispute is posted to 30-04-2024 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 173 OF 2020

M/s.Kapil Chits (Telangana) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman,
...DISPUTANT
VERSUS
Mr. Madakam Prakash Dora,& 3 Others
To
Opponent No.1. Mr. Madakam Prakash Dora, S/o. PapaRao, Age: 33 years,Occ: Head Constable TSSP, B Gangaram, R/o. H.No.2-97, Vedullkonda Village, Addathigala Mandal, East Godhavari District.533428
Opponent No.2. Kunjem Venkanna Dora, S/o. Pandavulu Dora, Age: 35years, Occ: Head Constable TSSP B Gangaram, R/o. H.No.4-7, Chinna Baringi Village, Ropa Chodavaram Mandal, East Godhavari District.533288.
Opponent No.4. Pattika Madhava Rao, S/o. Neelakantham, Age: 37 years, Occ: Head Constable TSSP B Gangaram, R/o. H.No.37, Podi Post, Kurepam Mandal, Vizianagaram District.535523.
...OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of **Rs. 85,000=00** against you and others and where as the above Arbitration/ Dispute is posted to 07-05-2024 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

పురస్కారం అందుకుంటున్న కార్టూనిస్టు శేఖర్

కార్టూనిస్ట్ శేఖర్‌కు పురస్కారం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

నగరానికి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ శేఖర్‌కు విశాఖపట్నానికి చెందిన నార్తరన్ కోస్టల్ కార్టూనిస్టుల ఫోరం నిర్వహించిన పోటీల్లో పురస్కారం పొందారు. విజయవాడలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో నగదు బహుమతిని అందజేశారు. ఈసంద రంగా గోదావరి తీరంలో తెలుగు కార్టూనులు ప్రత్యేక సంచికను లో స్యానందం సంపాదకుడు రాము ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ఇ.వో.కె.ఎస్. రామారావు, కె బిఎన్ కళాశాలకర స్పాండెంట్ టి. శ్రీనివాస్ సాహితీ సమాఖ్య ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, బాలాంతరపు ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of address of candidate : **ARADADI POSIYYA**
Name of political Party : **INDEPENDENT**
(Independent candidates should write "Independent" here)
Name of Election : **LOK SABHA**
* Name of Constituency : **YANAM**

I, **ARADADI POSIYYA** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about may criminal antecedents:

(A) Pending criminal cases				
Sl. No.	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	**Sub-Court Yanam**	**57/2023 01-03-24**	**Pending**	**POCSO, Sec. 6, Or. 12**
(B)	Details about cases of conviction for criminal offences			
Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed		**Maximum Punishment Imposed**

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

ARADADI POSIYYA
Independent Candidate
Yanam
Lok Sabha

గ్రామాల్లో 'విప్పర్తి' ప్రచారం

ప్రజాశక్తి-మామిడికుదురు

పాశర్లపూడి, మొగలికుదురు గ్రామాల్లో మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాము ఆధ్వర్యంలో పి .గన్నవరం నియోజకవర్గం వై సి పి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్ ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తామని హామీ ఇస్తూ 2 ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి జగనన్న ప్రభుత్వము కు మళ్ళీ అవకాశం ఇవ్వాలని కోరారు ఈ ప్రచారం లో కుసుమ శ్రీధర్, తోరం భాస్కర్, మాజీ సర్పెంచ్ఎం త్రిమూ ర్తులు, యువివిసత్యనారాయణ, ఎంపిటిసి సభ్యుడు నెల్లి దుర్గా ప్రసాద్, తులా గోపాల కృష్ణ తదితరులు పాలుగున్నారు

22న విప్పర్తి నామినేషన్

ఈ నెల 22న ఉదయం 11గంటలకు పి.గన్నవరం ఆర్ఓ కార్యాలయం లో నామినేషన్ వేసున్నట్లు వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణు గోపాలరావు మంగళవారం తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.

దాట్ల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కాట్రేనికోన

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం కుండలేశ్వరం, నడవపల్లి, బంటుమిల్లి గ్రామాల్లో టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ అసమర్ధ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో నాగిడి నాగేశ్వరరావు, నడింపల్లి సుబ్బరాజు, వాసంశెట్టి శ్రీనివాసరావు, పాకలపాటి వర్మ, గోకర కొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి- కపిలేశ్వర పురం రూరల్

మండలం లోని కేదార్లంక గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో మంగళవారం టిడిపిలో చేరారు . వీరికి ఎంఎల్ఎ వేగుళ్ల పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సాదే రవిభాస్కర్, వీధి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

జిల్లా సమగ్రాభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-అంబాజీపేట

జిల్లా సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందడుగు లేస్తున్న తనను ఎంపీగా గెలిపించాలని అమలాపురం పార్లమెంటరీ కూటమి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ కోరారు. వక్కలంక గ్రామంలో మంగళవారం పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, పి.గన్నవరం ఉమ్మడి జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ, పార్లమెంటు అభ్యర్థి హరీష్ మాథూర్, టు మెన్ కమిటీ సభ్యులు నామన రాంబాబు ల సమక్షంలో వైసిపి మాజీ మండల శాఖ అధ్యక్షులు వాసంశెట్టి చినబాబు ఆధ్వర్యంలో వాకలగరువు, మాచవరం, వక్కలంక గ్రామాల నుండి పలువురు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో డి,శ్రీనురాజు, గుడాల ఫణి, డివివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

ప్రజాశక్తి-అమలాపురం

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేయడంలో జిల్లాలో నియమించిన వీడియో చిత్రీకరణ, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ మీడియా మానిటరింగ్, సహాయ వ్యయ పరిశీలకులు పూర్తిగా అకౌంటింగ్ బృందానికి సహకరించాలని ఎన్నికల నోడల్ అధికారి వి.శివశంకర్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు వీడియో చిత్రీకరణ సర్వే లెన్స్ మీడియా మానిటరింగ్ బృందాల సమావేశం నిర్వహించారు. పోటీ చేయవలసిన అభ్యర్థులకు సంబంధించిన వ్యయ ప్రణాళికలు తదితర అంశాలపై నోడల్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా డిఆర్డిఎ పీడీ నోడల్ అధికారి వి శివశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి ప్రతి బందం మరింత పక్కా గా పనిచేస్తూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నగర పరిధిలోని తిల్లమ్మ చెరువు గట్టు, బాలయోగి కాల్వ గట్టు తదితర ప్రాంతాలతో పాటు అయినా పురం వరకు మంగళవారం ముమ్మిడివరం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలేపు ధర్మారావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి విభజన హామీల అమలుతో పాటు ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ప్రకటించిన ఐదు గ్యారంటీలను వివరిస్తూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుతో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ పెన్మత్స జగ్గరాజు, డిసిసి ఉపాధ్యక్షుడు గోడి భాస్కర రావు మండల పార్టీ అధ్యక్షుడు దివి వెంకన్న బాబు, అయితాబత్తుల పండు బాబు(కాట్రేనికోన) లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

ద్రాక్షారామంలో పోలీసు బందోబస్తు

ప్రజాశక్తి-రామచంద్రపురం

శిరోముండనం కేసులో మంగళవారం తుది తీర్పు వెలువడటంతో ముందస్తు జాగ్రత్తగా రామచంద్రపురం సర్కిల్ పరిధిలోని ద్రాక్షారామ వెంకటాయపాలెం గ్రామాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. రామచంద్రపురం సిఐ పి.దొర రాజు, కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా ఆధ్వర్యంలో పోలీసులు రెండు చాక్లెట్లు పికెట్లు ఏర్పాటు చేశారు. శిరోమడనం కేసులో తీర్పు వెలువడిన నేపథ్యంలో ఏ విధమైన ఉద్రిక్తలు తలెత్తకుండా స్థానిక పోలీసులు కేంద్ర బలగాలతో శాంతిభద్రతల పర్యవేక్షణకు ఉదయం నుండి సాయంత్రం వరకు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సిఐ ఆధ్వర్యంలో ద్రాక్షారాంలో పోలీస్ పికెట్

వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల వ్యాప్తంగా పలు పంచాయతీలలో వాలంటీర్లుగా పనిచేస్తున్న అనేకమంది వాలంటీర్లు తమ పదవులకు మంగళవారం రాజీనామా చేశారు. వైసిపి ప్రభుత్వ ఏర్పాట్లు భాగంగా ఆ పార్టీకి సేవ చేసేందుకు వాలంటరీ ఉద్యోగం తమకు ఆటంకముగా ఉందని అందుకే స్వచ్ఛందంగా రాజీనామాలు చేసి వైసిపి ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటామని తెలిపారు .ఈ సందర్భంగా చెయ్యేరు, నడవపల్లి, పల్లంకూరు పంచాయతీలకు చెందిన వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఆయా పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు.

మడికి మెయిన్ స్కూల్లో ఎంఇఒ-2 సుబ్బరాజు

డిగ్రీ 5వ సెమిస్టర్‌లో దీప్తి ప్రభంజనం

ప్రజాశక్తి-మామిడికుదురు

ఆంగ్ల మాధ్యమం విద్యా విధానంలో తొలి బ్యాచ్ కు చెందిన అయిదో సెమిస్టరు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.వి.వి.సత్యనారాయణ మంగళవారం చెప్పారు. ఆదికవి నన్నయ విద్యాలయం విడుదల చేసిన ఫలితాల్లో తమ విద్యార్థులు కోనసీమలోనే అగ్ర స్థానంలో నిలిచారన్నారు. అంతేకాకుండా బిఎస్‌సి ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు ఉమ్మడి తూర్పు గోదావరిలోనే నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని చెప్పారు. విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సబ్జెక్ట్ విభాగాధిపతులు మోకా రంగారావు, వాసంశెట్టి నాగరాజు, కోడూరి వెంకటేష్, యాలంగి రవికుమార్, డాక్టర్ వై.వి.ఎస్.ప్రసాద తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర కళాశాల విద్యార్థుల ప్రతిభ

అమలాపురం రూరల్ అమలాపురం స్థానిక శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ ఇటీవల విడుదల చేసిన 5వ సెమిస్టర్ ఫలితాలలో ప్రతిభ కనపరిచారని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎన్.నరసింహరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని ప్రిన్సిపల్ కె.మనోహర్, కరాటం ప్రవీణ్,కె.శ్రావణ్‌దిలీప్, ఎమ్.విజయలక్ష్మి, వై.వరప్రసాద్, రత్నవాణి, తదితరులు అభినందించారు.

వైసిపి పాలనలో ఆర్యవైశ్యులకు రక్షణ కరువు

ప్రజాశక్తి-మండపేట

వైసిపి పాలనలో ఆర్యవైశ్యులకు రక్షణకు లేదని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు విమర్శించారు. పట్టణ ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఎల్ఎ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సంగిత వెంకటరెడ్డి రెండు సార్లు, వల్లూరి నారాయణ రావు రెండు సార్లు, వివిఎస్ఎస్ చౌదరి, బిక్కిన కృష్ణార్జున చౌదరి, తాను గత పది సంవత్సరాల వరకూ ఎంఎల్ఎలు గా పని చేసినా ఎప్పుడు ఏ వ్యాపార సంస్థలు గానీ వ్యాపారస్తులు గానీ ఇబ్బందులు పడలేదన్నారు. కానీ గత ఐదు సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పట్టణంలో ఎటువంటి భయానక పరిస్థితులు నెలకొన్నాయో అందరికీ తెలిసిన విషయమేనని అన్నారు. ఇటువంటి అరాచక పాలన సాగనంపేందుకు ఆర్యవైశ్యులంతా సైకిల్ గుర్తుపై ఓటేసి రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపించిన చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

స్టేట్ లెవెల్ ఎస్ఎస్ఎ సర్వే పరీక్ష పరిశీలన

ప్రజాశక్తి-ఆలమూరు

స్టేట్ లెవెల్ సర్వ శిక్ష అభియాన్ సర్వే ఎగ్జామ్ స్థితిని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారి-2 పివి.సుబ్బరాజు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో నాలుగవ తరగతి విద్యార్థులకు ఎస్ఎస్ఎ వారి విద్యా పురోగతిపై నిర్వహిస్తుందన్నారు. ఈ ఎగ్జామ్ లో ఒఎంఆర్ షీటును కూడా విద్యార్థులకు ఇచ్చి వాటిని బబ్లింగ్ చేయడం ఉంటుందన్నారు. ఈ పరీక్ష విధానంలో విద్యార్థుల సాధించే మార్కుల ఆధారంగా వారి భవిష్యత్తు నిర్ణయం ఉంటు ందన్నారు. మండలంలో ఈ పరీక్ష నిమిత్తం 6 ఎగ్జామ్ సెంటర్లను మంజూరు చేశామ న్నారు. ఇందులో ప్రభుత్వ స్కూల్స్ ఐదు, ఒక ప్రైవేట్ స్కూలు ఉందన్నారు. అవి మడికి మెయిన్ స్కూల్, మూలస్థానం మెయిన్ స్కూ ల్, జొన్నాడ హైస్కూల్, ఆలమూరు మెయిన్ స్కూల్, చొప్పెల్ల మెయిన్ స్కూల్, చెముడు లంక నేతాజీ ప్రయివేటు స్కూల్ ఉందన్నారు.

పోలింగ్‌లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

ప్రజాశకి-అమలాపురం

పార్లమెంట్, అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకమని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు త్వరలో నిర్వహించనున్న పార్లమెంట్ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి బ్యాంకు ఉద్యోగులు ఒఎన్‌జిసి ఉద్యోగులను సూక్ష్మ పరిశీలకులుగా నియమించి మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నోడల్ మరియు మాస్టర్ ట్రయినీలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతా వరణంలో నిర్వహిం చడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ విధానాన్ని పరిశీలిస్తూ ఎలాంటి తప్పిదాలు, ఉల్లంఘనలు జరిగినా రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల పరిశీలకుల దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. పోలింగ్ నిర్వహణకు గంట ముందు మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ స్టేషన్లు పరిశీలించాలని సూచిం చారు. సమస్యాత్మక అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ముఖ్యంగా సూక్ష్మ పరిశీలకులను నియమిస్తారన్నారు. అభ్యర్థికి ఒక పోలింగ్ ఏజెంట్ మాత్రమే ఉండేలా చర్యలు తీసుకుంటూ, ఓటర్లు వరుస క్రమంలో వచ్చేలా చూడాల న్నారు. పోలింగ్ విధానాన్ని పరిశీలించి మైక్రో అబ్జర్వర్లకు ఇచ్చిన ఫార్మాట్లోనే నివేదిక ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోలింగ్ విధానాన్ని, ఇవిఎం, వివి పాట్ వినియోగించే విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సందర్భంగా అవగాహన కల్పించామ న్నారు.మైక్రో అబ్జర్వర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి ఫారం-12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హోమ్ ఓటింగ్ను సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు భారత ఎన్నికల సంఘం కల్పించిన హోమ్ ఓటింగ్ సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఫారం-12 డి ద్వారా హోమ్ ఓటింగ్ .ఎన్నికలు జరిగే మే 13వ తేదీని దృష్టిలో ఉంచుకొని హోమ్ ఓటింగ్కు ఆసక్తి ఉన్న వారి నుంచి ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 23 వరకు ఫారం- 12 డి దరఖాస్తు లను సంబంధిత సిబ్బంది సేకరిస్తారని, దాని ఆధారంగా పోస్టల్ బ్యాలెట్ మాది రిగా హోమ్ ఓటింగ్ అవకాశాన్ని కల్పిం చాలన్నారు. హోమ్ ఓటింగ్ విధానం ఇప్పటికే పలురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కు వర్తింప చేశారన్నారు. ఈ సారి పార్ల మెంట్, అసెంబ్లీ ఎన్నికల్లోనూ హోమ్ ఓటింగ్ విధానాన్ని అమలు చేస్తుండటంతో మైక్రో అబ్జర్వర్ అధికారులు అందుకోసం అవసరమైన చర్యల్లో భాగంగా ఈ శిక్షణను వినియోగించు కోవాలని సూచించారు. ఇంటి నుంచే ఓటు హక్కు వినియో గించు కునేందుకు ఎన్నికల కమిషన్ ఈసారి ప్రవేశపెట్టిన 12 డి విధానంపై సూక్ష్మ పరిశీలకులకు అవగాహన కల్పించారు. 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, వికలాంగులకు ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం ఉందన్నారు ఓటింగ్ వేసే విధంగా వారి ఇళ్ల వద్దకు వెళ్లాలని, ఓటు వేసే సమయంలో అన్ని విధాలా సహకరించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియను గోప్యంగా ఉంచాలని వెల్లడిం చారు. పలు ఓటింగ్ సందర్భంగా చేయవలసిన. చేయకూడని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన పెంపొందించారు. అంగ వైకల్యం 40 శాతం పైబడి ఉన్న వారికి, 85 ఏళ్లు పైబడ్డ వృద్ధులకు ఇంటి దగ్గర ముందే ఓటు వేసే హోమ్ ఓటింగ్ సౌక ర్యాన్ని అందు బాటులో తెచ్చిందన్నారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపే తానికి ఓటు హక్కు వినియోగించు కోవడం ముఖ్యమన్నారు కార్యక్ర మంలో నోడల్ అధికారులు డిఆర్‌డిఎ పీడీ విశివశంకర్ ప్రసాద్, ఎల్‌డిఎం కె.శ్యామ్‌బాబు, మాస్టర్స్ ట్రయినీలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు అత్యంత కీలకం

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతీ ఒక్క ఓటు అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సోషల్ మీడియా, యూట్యూబ్ చానల్స్ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రానున్న మే నెల 13న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొనేలా అవగాహన కల్పించేందుకు అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. తొలిసారిగా ఓటు హక్కు పొందిన యువత, అధిక వయసు కలిగిన ఓటర్ల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం తొలి సారిగా ఈ ఎన్నికల్లో హోం ఓటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. చాలామందిలో ఓటు ఎందుకు వేయాలి, నా ఒక్క ఓటుతో ఏమీ కాదులే, సెలవు రోజు కదా, వేరే కార్యక్రమాలు, ఇంటి వద్దనే పనులను పురమాయించుకుని ఓటు హక్కును వినియోగించుకోవడం నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రస్తుత సమాజంలో యువతతోపాటు అన్ని వయసులవారు సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానల్స్‌ను అనుచరిస్తున్నందున ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టికి, బలోపేతానికి ప్రతి ఒక్క ఓటు అత్యంత కీలకమనే విషయానికి సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానల్ ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలనికోరారు. కాకినాడ జిల్లా భౌగోళిక పరిస్థితులు, ఇతర వనరులను దృష్టిలో ఉంచుకుని ఓటర్లను చైతన్య పరుస్తూ వినూత్నంగా వీడియోలు రూపొందించాలన్నారు. సాధారణ ఎన్నికల్లో కాకినాడ జిల్లా పోలింగ్ శాతం పెరిగేందుకు ప్రతి ఒక్కకూ కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారులు పి.విజయ్‌భాస్కర్, ఎం.బానుప్రకాష్, వివిధ సోషల్ మీడియా, యూట్యూబ్ చానల్స్ ప్రతినిధులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి నివాస్

పారిశుధ్య లోపం

-అవస్థలు పడుతున్న జనం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ శివారులోని తలుపులమ్మ కాలనీలో పారిశుధ్య నిర్వహణ పట్ల మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో చెత్త పోగులు పేరుకుపోయి దుర్వాసనతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వీరయ్యమ్మ పేట నుంచి తలుపులమ్మ కాలనీకి వెళ్లే రహదారిలో పరిస్థితి మరింత అద్వానంగా తయారయింది. ఈ రహదారిలో తలుపులమ్మ కాలనీ శివారు వీధిలో రోజుల తరబడి చెత్తను తొలగించేందుకు సిబ్బంది రాకపోవడంతో చెత్త కుండీలు నిండిపోయి రహదారి నిండా చెత్త పోగులు పేరుకు పోతున్నాయి. ఈ చెత్త పోగుల్లో పందులు, కుక్కలు గుంపులుగా చేరి చెత్త పోగులను కెలకటంతో రహదారిలో వెళ్లేవారు దుర్వాసనతో అవస్థలు పడుతున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పది రోజులుగా తమ కాలనీలో చెత్త తొలగించేందుకు సిబ్బంది రావటం లేదన్నారు. పేద, అట్టడుగు వర్గాలు, చేతి వృత్తిదారులు అధికంగా నివసించే ఈ కాలనీలో పారిశుధ్య నిర్వహణపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ కాలనీని పరిశీలించి ఏ రోజు చెత్త ఆ రోజు తొలగించేవిధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చెత్తను తొలగించకపోవడంతో నిండిపోయిన చెత్త

శిరోమండనం కేసు తీర్పు పట్ల సిపిఎం హర్షం

ప్రజాశక్తి - కాకినాడ, తాళ్లరేవు

శిరోముండనం కేసులో వైసిపి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మరొక 10 మందికి 18 నెలల జైలు శిక్ష విధిస్తూ విశాఖ కోర్ట్ ఇచ్చిన తీర్పు పట్ల సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 1996లో దళితులకు శిరోముండనం చేసిన ఘటనపై సిపిఎం, వామపక్ష పార్టీలు, దళిత, ప్రజా సంఘాలు సుదీర్ఘ పోరాటం చేశాయని ఆయన గుర్తు చేశారు. జిల్లా కలెక్టరేట్ ముట్టడిలు, ధర్నాలు, రాస్తారోకోలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడిని తెచ్చాయని అన్నారు. కోర్టు సరైన తీర్పు ఇచ్చిందని రాజశేఖర్ అన్నారు. అలాగే శిరోమండనం కేసులో వైసిపి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులకు శిక్ష విధించడం విధించడం పట్ల విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు హర్షం వ్యక్తం చేశారు. తీర్పు రావడానికి సమయం పట్టినా న్యాయం బ్రతికే ఉంది అనడానికి ఈ తీర్పు ఒక ఉదాహరణ అన్నారు. ఈ కేసులో 28 ఏళ్ల తర్వాత తీర్పు వెలువడిన, చివరకు న్యాయం గెలిచిందనీ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఈ దేశంలో దళితులకు కంచు కవచంగా ఉందని ఇది మరోసారి రుజువైందని ఏడుకొండలు అన్నారు.

అందరం ఓటేద్దాం - స్వీప్ లక్ష్యం సాధిద్దాం

మానవహారంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ ఉషారాణి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎన్నికల కమిషన్ నిర్దేశించిన విధంగా ఓటు హక్కు వినియోగించుకోవాలంటూ మంగళవారం స్థానిక దర్గా సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎంసిసి), ఎంపిడిఒ జి.ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన మానవహారంలో ఎంపిడిఒ మాట్లాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నూరు శాతం ఓటింగ్ లక్ష్యం సాధించేందుకు అధికార యంత్రాంగమంతా కృషి చేస్తుందని అన్నారు. దీనికి ఓటు హక్కు కలిగిన ప్రజలు సహకరించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె ఓటు హక్కు వినియోగంపై, ఓటింగ్ యంత్రాల పని విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వి.సురేష్, ఇన్‌ఛార్జ్ ఇఒపిఆర్‌డి నక్కా సత్యనారాయణమూర్తి, పంచాయితీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

గౌహతి ట్రైన్‌లో గర్భిణి ప్రసవం

ప్రజాశక్తి - కోటనందూరు

బెంగళూరు నుంచి కృష్ణగంజి వెళుతున్న గౌహతి ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో మంగళవారం నిండు గర్భిణీ ప్రసవించి ఆడబిడ్డకు జన్మ నిచ్చిందని తుని రైల్వే ఎస్ఐ షేక్ అబ్దుల్ మహరూపు తెలిపారు. గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో అస్సాం రాష్ట్రానికి చెందిన సాహనువాస్ తన భార్య ఇషా ఫర్వీన్ కలిపి ప్రయాణిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తుని సమీపంలోకి వచ్చే సమ యానికి ఒక్కసారిగా పురిటి నొప్పులు రావడం తో ఆందోళన చెందని భర్త రైల్వే టోల్ ఫ్రీ నెంబర్ 139 కు ఫోన్ చేశారని, ఇంతలో ట్రైన్‌లో ఉన్న తోటి మహిళలు సహకారంతో ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చిందని తెలిపారు. అప్పటికే రైల్వే పోలీసులు తుని రైల్వే స్టేషన్‌లో 108 వాహనాన్ని సిద్ధం చేశారని, స్టేషన్‌కు ట్రైన్ రాగానే తల్లీబిడ్డలను తుని ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. తల్లి బిడ్డ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

శిశువును ముద్దాడుతున్న రైల్వే పోలీసు

నేడు గొల్లప్రోలులో నాగబాబు రోడ్ షో

ప్రజాశక్తి - పిఠాపురం

రాబోయే ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు గొల్లప్రోలు పట్టణంలో నేడు రోడ్ షో నిర్వహిస్తున్నట్లు జాతీయ మీడియా కోఆర్డినేటర్ వేములపాటి అజయ్, ఎలక్షన్ కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం కుమారపురం గ్రామంలోని గోకుల్ గ్రాండ్‌లో మీడియా సమావేశంలో రోడ్ షో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి అభ్యర్థి పవన్ కళ్యాణ్‌కు ఓటు వేసి గెలిపించాలని గొల్లప్రోలు జడ్‌పి స్కూల్ నుంచి నాలుగు గంటలకు రోడ్ షో ప్రారంభమవుతుందన్నారు.

స్ట్రాంగ్‌రూమ్‌కు ఇవిఎం, వివిప్యాట్‌లు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ సిటీ నియోజకవర్గానికి సంబంధించిన ఇవిఎం, వివిప్యాట్‌లను మంగళవారం మెక్లారిన్ స్కూల్ ఆవరణలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఉన్న తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు పర్య వేక్షణలో వివిధ రాజకీయ పార్టీల నాయ కుల సమక్షంలో ఇవిఎం, వివిప్యాట్‌లను తాత్కాలిక స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచి సీల్ వేశారు. సిటీ నియోజకవర్గానికి సంబంధించి 281 కంట్రోల్ యూనిట్లు, 281 బ్యాలెట్ యూనిట్లు, సుమారు 305 వివి ప్యాట్‌లు ఇక్కడకు కేటాయించారు. ఇదే సంఖ్య పార్లమెంట్ అభ్యర్థికి సంబంధించి కూడా వచ్చినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు.

ఇవిఎం, వివిప్యాట్‌ల భద్రతను పరిశీలిస్తున్న ఆర్‌ఒ

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎఆర్‌ఒ చల్లన్నదొర, డిప్యూటీ తహశీల్దార్లు నాయుడు, సిహెచ్ అనిల్ కుమార్, పవన్, ఆర్ఐ దీపక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిశీలకుల వసతి ఏర్పాట్లు పరిశీలన

త్వరలోనే కేంద్ర పరిశీలకులు ఇక్కడకు రానున్నారని రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు తెలిపారు. వీరు బస చేసేందుకు రామ్‌కోస భవనంలో వసతి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి అక్కడ కల్పిస్తున్న సదుపాయాలను, వసతి ఏర్పాట్లను ఆయన పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట నగరపాలక సంస్థ ఎస్ఇ పి.సత్యకుమారి, ఎఇ రమేష్ పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ

కాకినాడ పిఆర్ ప్రభుత్వ కళాశాల ఆవరణలో అదర్ పోలింగ్ ఆఫీసర్స్(ఒపిఒ)లకు ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. రెండు రోజుల్లో దాదాపు 2,400 ఒపిఒలకు శిక్షణ ఇచ్చారు. సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి విధులపై ఒపిఒలకు సూచనలు ఇచ్చారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని బి.కొత్తూరు గ్రామంలో దొడ్డి నాగు ఆధ్వర్యంలో వైసిపి నుంచి సంగిశెట్టి సత్తిబాబు, నానాజీ మిత్రబృందం టిడిపిలో చేరింది. మాజీ ఎంఎల్ఎ వర్మ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పట్టణంలోని 18, 22 వార్డులలో ఎన్నికలు ప్రచారం నిర్వహించి, ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

మల్లేపల్లిలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మల్లేపల్లి జాతీయ రహదారి పక్కన దొమ్మా వెంకటరాజు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, గ్రామ ఉపసర్పంచ్ దొమ్మా శ్రీను ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. మండు వేసవిలో దాహార్తులకు, బాటసారులకు దాహార్తిని తీర్చడానికి చలివేంధ్రం ఏర్పాటు చేసినట్లు శ్రీను తెలిపారు. చలివేంద్రంలో చల్లటి మజ్జిగ, మంచినీళ్లు అందజేశారు.

విద్యుత్ స్తంభానికి మంటలు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ లోపలికి వెళ్లే మార్గంలో సోమవారం రాత్రి విద్యుత్ స్థంభానికి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతంలో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ సుభాకర్ రెడ్డి అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. దీంతో సిబ్బంది హుటా హుటీన సంఘటన ప్రాంతానికి వచ్చి మంటలను అదుపు చేశారు. ఇదిలావుంటే..విద్యుత్ స్తంభానికి ఉండాల్సిన కనెక్షన్ల వైర్లతోపాటు, నెట్ కేబుల్స్, టివి కేబుల్స్, తదితర వైర్లు ఉంటున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ స్తంభానికి ఇష్టారీతిలో వైర్లు పెడుతున్న సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడాన్ని స్థానికులు తప్పుపడుతున్నారు.

చెక్ పోస్టుల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

విజయవాడ సెబ్ అసిస్టెంట్ కమిషనర్ విజయ సోమవారం మండలంలోని చెక్ పోస్టులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలేకుర్రు, జార్జిపేట వై-జంక్షన్, సుంకరపాలెం చెక్ పోస్టులను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.

పలువురు వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

మండలంలో 52 మంది వాలంటీర్లు మంగళవారం రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ నారాయణ రావు మంగళవారం తెలిపారు. నాగులపల్లి, ఉప్పాడకు సంబంధించిన వాలంటీర్లు 52 మంది వ్యక్తిగతంగా వచ్చి రాజీనామా లేఖలను అందించారిన చెప్పారు.

తోటను వైసిపి నుంచి సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రస్తుత వైసిపి ఎంఎల్‌సి, వైసిపి మండపేట నియోజకవర్గ అభ్యర్థి తోట త్రిమూర్తులును వైసిపి నుంచి సస్పెండ్ చేయాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, దళిత సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టా జానకిరామారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. శిరోముండనం కేసులో కోర్టు నిందుతుడిగా గుర్తించి శిక్షతోపాటు, జరిమానాను విధించిందనందున తక్షణమే వైసిపి నుంచి తోట త్రిమూర్తులును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దళిత యువకుడిని హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన అనంత ఉదయ్‌భాస్కర్‌ను వైసిపి నుంచి బహిష్కరించాలని, లేనిపక్షంలో దళితులపై దాడులు చేయడానికి వారికి లైసెన్సు ఇచ్చినట్లుగా భావించాల్సివస్తాదని అన్నారు.

నీలాద్రిరావుపేటలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం నీలద్రిరావుపేటలో వైసిపి జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి తోట నరసింహంను గెలిపించాలని ఆయన సతీమణి తోట వాణి, కోడలు శ్రీనిధి ఎన్నికలప్రచారాన్ని నిర్వహించారు. శివాలయం దగ్గర కొబ్బరికాయ కొట్టి ప్రసారం ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి వైసిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొరబాబు, వైసిపి నాయకులు మద్దిపట్ల రామకృష్ణ, తాళ్లూరు మధు, రామకుర్తి మూర్తి, సర్పంచ్ సురేష్ బాబు, గ్రామ ఉప సర్పంచ్ గండికోట శ్రీను పాల్గొన్నారు.

నాగబాబును అభినందిస్తున్న కమిషనర్

నాగబాబుకు మూడు పతకాలు

ప్రజాశక్తి- సామర్లకోట

ఈనెల 13న సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ స్టేడియంలో జరిగిన 5వ నేషనల్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సామర్లకోటకు చెందిన యాతం నాగబాబు మూడు పతకాలు సాధించాడు. ఈ మేరకు నాగబాబు ను మంగళవారం సామర్లకోట మున్సిపల్ కమిషనర్ జె.రామారావు అభినందించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ 800 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 400 మీటర్లు, 200 మీటర్లు పరుగు పందెంలో వెండి పతకాలు సాధించినట్టు చెప్పారు. నాగబాబు ప్రస్తుతం కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా మలేరియా విభాగంలో సబ్ యూనిట్ అధికారిగా పనిచేస్తున్నారు.

ఆదిత్య పాలిటెక్నిక్ ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న అధ్యాపక నైపుణ్యాభివృద్ధి సదస్సు మంగళవారంతో ముగిసింది. నూతన పాఠ్య ప్రణాళిక అనుసరించి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులకు ఆటో క్యాడ్‌లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సదస్సుకు డాక్టర్ ఎ.శ్రీధర్‌రెడ్డి నేతృత్వం వహించారు. ముగింపు సమావేశంలో ప్రిన్సిపల్ ఎస్‌టివిఎస్.కుమార్ మాట్లాడుతూ అధ్యాపకులు తమ తమ విభాగాల్లో జరుగుతున్న నూతన ఆవిష్కరణలు గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుని విద్యార్థులకు వాటిని అందించాలని సూచించారు. ఈ శిక్షణా తరగతులలో పాల్గొన్న అధ్యాపకులకు సర్టిఫికెట్స్ అందచేశారు.

సుభాష్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి - కాజులూరు

మండల పరిధిలోని గొల్లపాలెంకు వచ్చిన టిడిపి రామచంద్రపురం నియోజకవర్గ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్‌కు ఘన స్వాగతం లభించింది. జనసేన నాయకులు గొల్లపల్లి చిన్నా నివాసానికి వచ్చిన ఆయన రాబోయే ఎన్నికల్లో టిడిపికి మద్దతుగా నిలవాలని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా సుభాష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సలాధి నానాజీ, ఏరుబండి నాని, శేఖా శ్రీరామ్, దూడల వాసు, ఆటో నాగార్జున, పోలిశెట్టి దుర్గానాగు పాల్గొన్నారు.

దొరబాబు సతీమణి ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 11, 12 వార్డుల పరిధిలో మంగళవారం సాయంత్రం వైసిపి అభ్యర్థి దవులూరి దొరబాబు సతీమణి చంద్రకళ ఇంటంటా ప్రచారాన్ని నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ ఛైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, నాయకులు సయ్యద్ జానీ, కాపుగంటి కామేశ్వరరావు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధి హామీ కూలి మృతి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

గుండెపోటుతో ఉపాధి హామీ పథకం కూలీ మృతి చెందిన సంఘటన కాకినాడ రూరల్ మండలంలోని సర్పవరం గ్రామంలో సోమవారం జరిగింది. సర్పవరం గ్రామానికి చెందిన బొండడా సీత(59) మహిళ జాతీయ ఉపాధి హామీ పనులకు ఉదయం 6గంటలకు బయలుదేరింది. మార్గమధ్యలో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయింది. హుటా హుటీన 108లో ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మరణించినట్లు అధికారులు తెలిపారు. సంఘటన స్థలానికి ఎన్‌ఆర్‌జిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ జి.గణేష్, సిబ్బంది కుటుంబ సభ్యులను పరామర్శించారు.

శిరోముండనం నిందితుడు తోటకు ఆ శిక్ష చాలదు..

ప్రజాశక్తి - కాకినాడ

దళితుల శిరోముండనం కేసులో తోట త్రిమూర్తులకు విధించిన శిక్ష చాలదని, కనీసం ఏడేళ్లశిక్ష విధించి ఉంటే బాగుండేదని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.సురేష్‌కుమార్, కె. సింహాచలం ఓ ప్రకటనలో అన్నారు. కోర్టు విధించిన శిక్ష పట్ల కెవిపిఎస్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. 28 సంవత్సరాల క్రితం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా జరిగిన అనాగరికమైన దాడిపై ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక కోర్టులోనే తీర్పు ఇలా రావడం ఆవేదన కల్గించిందన్నారు. ఆలస్యమైనా పూర్తి స్థాయి న్యాయం జరగకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. తోట త్రిమూర్తుల కేసులో దళితులకు కోర్టులో న్యాయం జరిపించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫల మైందన్నారు. ప్రభుత్వం దీనిపై అప్పీలుకు వెళ్లి ఇప్ప టికైనా కఠిన శిక్ష ఖరారయ్యే విధంగా ప్రయత్నం చేయా లని కోరారు. ఎంఎల్‌సి అనంతబాబు ఒక దళితుడిని హత్య చేసి దర్జాగా బెయిల్ మీద తిరగటమే కాకుండా ఎన్నికల్లో ప్రత్యర్థులను బెదిరించటం, అక్రమాలు చేయటం, అధికార దుర్వినియోగానికి పాల్పడటం చూస్తున్నా మన్నారు. ఈ తరుణంలో 28 సంవత్సరాలపాటు ఓపికగా పోరాడిన వెంకటాయిపాలెం దళితులకు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం అభినందనలు తెలిపారు.

నవయుగ వైతాళికుడు కందుకూరి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

సంఘసంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలుగుజాతికి నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం అని గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు అన్నారు. మంగళవారం బోటు క్లబ్ ఉద్యానవనం వద్ద కందుకూరి వీరేశలింగం జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1848 ఏప్రిల్ 16న ఆయన రాజమహేంద్రవరంలో జన్మించారని అన్నారు .స్త్రీ విద్యపై ఉద్యమించి బాలికలకు పాఠశాలలను ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలో బ్రహ్మ సమాజం, హితకారిని సమాజం స్థాపించి తన యావదాస్తిని దానికి దానం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాజా పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పోలింగ్‌కు కృషి

ప్రజాశక్తి - కాజులూరు

సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న ఇతర పోలింగ్ సిబ్బంది (ఒపిఒ) ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు కృషి చేయాలని తహశీల్దార్ ఎ.శాంతిలక్ష్మి కోరారు. మంగళవారం స్థానిక జడ్‌పి పాఠశాలలో జరుగుతున్న ఒపిఒల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. మే 13 న జరిగే పోలింగ్ ప్రక్రియ నిర్వహణ, ఇవిఎం, వివిప్యాట్ పనితీరు, పోలింగ్ ప్రక్రియలో ఒపిఒల పాత్ర, ఓటరు జాబితా పరిశీలన, గుర్తింపు కార్డుల తనిఖీ ఇతర ఎన్నికల మార్గదర్శకాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒపిఒలు ఓటింగ్ ప్రక్రియపై సంపూర్ణంగా అవగాహన

ఇవిఎం వినియోగంపై వివరిస్తున్న తహశీల్దార్

పెంపొందించుకోవాలన్నారు. ప్రధానంగా పోలింగ్ కేంద్రంలోకి ఓటరు తిసుకొచ్చే గుర్తింపు కార్డులు, ఓటరు జాబితాలోని పేర్లు తనిఖీ చేసే సమయంలో ఒపిఒలు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

నిబంధనలకు లోబడి తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ఫ్లయింగ్ స్క్వాడ్(ఎఫ్ఎస్‌టి) బృందాలు తనిఖీలు నిర్వహించాలని ఆర్‌ఒ జె.సీతారామారావు అన్నారు. మంగళవారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఎఫ్ఎస్‌టి బృందాలతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభ పరిచే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి, లేదా పార్టీ కార్యకర్త ఎన్నికల సామాగ్రిని తీసుకు వెళ్లే వాహనంలో రూ.50 వేల కంటే ఎక్కువ నగదు లభించినా, రూ.10 వేలు విలువ కంటే ఎక్కువ మద్యం, ఆయుధాలు, ఓటర్లను ప్రలోభపరిచే బహుమతి వస్తువులు లభిస్తే సీజ్ చేయాలని ఆదేశించారు. నగదు,వస్తువులు స్వాధీనం చేసుకున్న తర్వాత వ్యక్తులకు రసీదు అందించాలన్నారు. తనిఖీల్లో ఎక్కడైనా రూ 10 లక్షలకు మించి నగదు లేదా వస్తువులు దొరికితే వాటిని సీజ్ చేసేటప్పుడు ఐటి అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌టి బృందం హెడ్స్ సంజయ్ కుమార్, ఇనుమర్తి సురేష్, శర్మ, చౌదరి పాల్గొన్నారు.

చేనేత కార్మికులతో మాట్లాడుతున్న నాగబాబు

చేనేతపై జనసేన ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

చేనేత రంగాన్ని అభివృద్ధి చేసేందుకు జనసేన పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు అన్నారు. మంగళవారం స్థానిక సురక్ష ప్యాలస్‌లో జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుత్తూ చేనేత రంగానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి చేనేత కార్మికుడు లేవనెత్తిన జిఎస్‌టి రద్దు అంశాన్ని పార్టీ అధ్యక్షుడు పవన్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చింతలపూడి రమణ, సానా లోవ, చేనేత కార్మికులు మల్లి బాబు, తదతరులు పాల్గొన్నారు.

3వ డివిజన్‌లో పిల్లి దంపతుల ప్రచారం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ కార్పోరేషన్ పరిధిలోని మూడవ డివిజన్‌లో మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి దంపతులు ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంతం సందీప్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.6 లక్షలు నగదు స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, సిబ్బంది పెద్దాపురం మెయిన్‌రోడ్‌లో నిర్వహించిన తనిఖీల్లో రూ.6 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆర్‌ఒ జె.సీతారామారావు తెలిపారు. మంగళవారం సాయంత్రం అధికారులు నిర్వహించిన ఒక వాహనాన్ని తనిఖీలు చేయగా కాండ్రకోట గ్రామానికి చెందిన శ్రీరామచంద్రమూర్తికి సంబంధించినదిగా గుర్తించారు. అయితే ఆ నగదును సంబంధించి సరైన పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసి కాకినాడ ట్రెజరీకి జమ చేసినట్లు ఆర్‌ఒ తెలిపారు.

టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని స్థానిక 13, 17 వార్డుల్లో, గొల్లప్రోలు మండలంలోని కొడవలి గ్రామంలో మాజీ ఎంఎల్‌ఎ వర్మ జనసేన అభ్యర్థి పవన్ కళ్యాణ్‌కు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు గాజు గ్లాస్‌పై వేసి ఎంపీ, ఎంఎల్‌ఎ కూటమి ఆభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాయుడు శ్రీనుబాబు, కోళ్ళ బంగారుబాబు, నాయకులు నాగబాబు, సురేష్, యాసిన్ పాల్గొన్నారు.

కాజులూరులో ఎంపీ బోస్ ప్రచారం

ప్రజాశక్తి - కాజులూరు

కాజులూరులో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఇంటింటా ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ముత్యాలమ్మ వేపచెట్టు, చేనేత సంఘ ప్రాంతం, మెయిన్ రోడ్ షాపులకు చెందిన వ్యాపారస్తులను కలుసుకుని వైసిపికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండంగి సరోజినీ, చిన్నారావు, వన్నుం సుబ్బారావు, రామ్ శేఖర్ పాల్గొన్నారు.

ఓటింగ్ పెంచేందుకు కృషి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండల ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలని కొత్తపల్లి ఎంపిడిఒ వెంకట్ నారాయణ అన్నారు. మంగళవారం కొత్తపల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వెలుగు ఎపిఎం శ్రీధర్ ఆధ్వర్యంలో విఒఎలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఓటు వేసేందుకు గుర్తింపు కార్డు గాని, ఆధార్ కార్డు గాని, డ్రైవింగ్ లైసెన్స్ గాని ప్రభుత్వం నిర్దేశించిన ధ్రువపత్రాలను తీసుకుని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ విస్తరణ అధికారి ఎంఎస్ భాస్కర్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

సంఘ నిర్మాణానికి కృషి చేద్దాం

ప్రజాశక్తి - కాకినాడ

సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నేత ఆంజనేయులు

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) సంఘ నిర్మాణానికి కృషి చేయాలని సంఘ రాష్ట్ర కార్యదర్శి ఆంజనే యులు పిలుపునిచ్చారు. మంగళ వారం ఎపిడబ్ల్యూజెఎఫ్ కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు వాతాడ నవీన్‌రాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత సమీక్ష సమావేశాలపై, సభ్యత్వాల నమోదు, మీట్ ది మీడియా, గత 10 సంవత్సరాల ఆడిట్, జర్నలిస్టుల సంక్షేమం పలు అంశాలపై చర్చించారు. ఇటీవల మరణించిన రెడ్డి నాయుడుబాబు మరణానికి చింతిస్తూ మౌనం పాటించారు. జర్నలిస్టుల నుంచి సేకరించిన డబ్బులను రెడ్డి నాయుడు బాబు కుమారుడు పేరున ఫిక్స్ డ్ డిపాజిట్ చేయాలని, ఈ పనిని రెండు రోజుల్లో పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ సంఘ నిర్మాణం ప్రతిష్ట చేయడానికి అందరూ కలిసి కృషి చేయాలని, జర్నలిస్టుల సంక్షేమానికి తగిన కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఫెడరేషన్‌లో సభ్యత్వం కలిగిన జిల్లా స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ఉన్న సభ్యులకు ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింప చేయాలని, ఒక ప్రత్యేక సంచికకు ఏర్పాట్లు చేయబోతున్నట్లు తెలిపారు. అనంతరం ఎపిడబ్ల్యూజెఎఫ్ 2024 డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్, ట్రెజరర్ రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎస్‌కె.మున్ని, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

18 నుంచి నామినేషన్ల ప్రక్రియ

కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి -అమలాపురం

సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ నెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారు లు నామినేషన్ పత్రాలు దాఖలు పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ పట్ల సంపూర్ణమైన అవగాహనతో ఎక్కడ పొరపాటులకు తావులేకుండా నిర్వహించాలని స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ నెల 18వ తేదీ నుంచి స్వీకరించనున్న నామినేషన్ల ప్రక్రియ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, నో డ్యూస్ పత్రాలు జారీ, అభ్యర్థుల డిపాజిట్ చెల్లింపు అంశాలపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ నేర చరిత్ర క్రిమినల్ కేసులు ఉన్న అభ్యర్థులు తమ యొ క్క కేసులు వివరాలను మూడు సార్లు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మాధ్యమాలలో స్పష్టంగా కనిపించే విధంగా ప్రచురితమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశం చారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి చేత ప్రతిజ్ఞ చేయించాలని తదుపరి సంబంధిత రిటర్నింగ్ అధికారి ప్రతిజ్ఞ చేసినట్లు తేదీ సమయం రాసి అభ్యర్థి తో సంతకం చేయించి అభ్యర్థికి ఆ యొక్క సర్టిఫికెట్ అందించాలన్నారు. నామి నేషన్ల పరిశీలన సమయంలో అభ్య ర్థి సమర్పించిన అన్ని సెట్ల నామినేషన్లను తప్పనిసరిగా పరిశీలన చేయాలన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా ఆకళింపు చేసుకొని నామినేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆర్వోలను ఆదేశించారు. కార్యక్ర మంలో జిల్లా జెసి, రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్.నుపూర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

18న ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్

ముమ్మిడివరం సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదలతో పాటు అదే రోజు నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమౌతుందని ముమ్మిడివరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.మదన్‌మోహన్‌రావు తెలిపారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

18న ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ జారీ అవుతుందని, అదే రోజున నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమై 25తో ముగుస్తుందన్నారు.

నేటి నుంచి అందుబాటులోకి నామినేషన్ పత్రాలు

మండపేట సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ వేయదలచిన అభ్యర్థులు సంబంధిత పత్రాలు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్వో కార్యాలయం నందుబుధవారం నుండి పొందవచ్చని ఎన్నికల అధికారి డివిఎస్.ఎల్లారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-రామచంద్రపురం

హాస్టల్ విద్యార్థులకు సౌకర్యాలు లేమి అనే శీర్షిక ఈనెల 13న 'ప్రజాశక్తి' దినపత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఈ మేరకు హాస్టల్ వార్డెన్ అబ్బిరెడ్డి శ్రీనివాసరావు మంగళవారం హసనబాదలోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో విద్యార్థులకు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ద్రాక్షారామ ఆరోగ్య కేంద్ర వైద్యులు తోలేటి సందీప్ నాయుడు వైద్య సిబ్బందితో సుమారు 60 మంది విద్యార్థులు పరీక్షించి

విద్యార్థులకు వైద్య పరీక్షలు

వారికి మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు పారిశుధ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శ్రీనివాసరావు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మంచి నీటి ట్యాంకులను పూర్తిగా నింపాలి

ప్రజాశక్తి-మామిడికుదురు

వేసవి తీవ్రత దష్ట్యా గ్రామాల్లో మంచి నీటి ట్యాంకులు పూర్తి సాయిలో నింపాలని సర్పంచ్‌లు పలువురు ఎంపిడిఒ ఎస్.వేణు గోపాల్ రెడ్డికి విన్నవించారు. మండలపరిషత్ కార్యాలయం లో మంగళవారం అధికారులతో తాగు నీటి సమస్యపై సమీక్ష సమావే శం జరిగింది. ఆర్‌డబ్ల్యూ ఎస్ అధికారులు తాగు నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు కార్యాచరణ రూపొం దించాలని కార్యదర్శులను ఆదేశించారు. సమావేశం లో సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల్లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-మండపేట

స్థానిక సంగమేశ్వర కాలనీ ప్రాథమిక విద్యను ముగించి ఉన్నత పాఠశాల విద్యలో అడుగు పెడుతున్న విద్యార్థులందరికీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్యఅతిథిగా ఎంఇఒ చింత వెంకట సోమిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహిం చాలన్నారు. అనంతరం ప్రాథమికోన్నత విద్యలో రాటుదేలితేనే ఉన్నత విద్యాభ్యాసం తేలికవుతుందని చెప్పారు. ప్రాథమిక విద్యను ముగించుకున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులచే గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేసి శు

పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మొదటి రెండవ తరగతి విద్యార్థుల నత్యప్రదర్శన తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యంబ, ఉపాధ్యాయులు, వెంకట శ్రీధర్, శేషారత్నం, పి ఎం సి ఛైర్మన్ క్రాంతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోరపాటికి నివాళి

ప్రజాశక్తి -ఆలమూరు

స్థానిక సమత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాంగణము నందు మంగళవారం కోరపాటి సూర్యనారాయణ మూర్తి 17వ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా పలువురు సిపిఐ నాయకులు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఒంటిపల్లి కష్ణమూర్తి, సిపిఐ నాయకులు కె.రామకృష్ణ, జె.ఏసు రాజు, వి.శ్యామ్యూ ల్, రవికుమార్, న్యాయవాది నర సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో చోరీల బెడద

- చర్యలు చేపట్టని ఆలయ అధికారులు
- ఇబ్బందులు పడుతున్న యాత్రికులు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రద్దీ ప్రదేశాలు వారి టార్గెట్.. యాత్రికుల్లా వేషధారణలో.. దోచేస్తున్నారు. దేవుడికి మొక్కుతుంటే నిలువు దోపిడీ చేస్తున్న దొంగలు.. సర్వం కోల్పోతున్న యాత్రికులు.. పట్టించుకోని ఆలయ అధికారులు. ఇదీ వాడపల్లి వెంకన్న ఆలయం వద్ద యాత్రికుల పరిస్థితి..

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం వచ్చిందంటే చాలు 60 వేలు పై పడే యాత్రికులు వస్తారు. పర్వదినాలు, తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి శనివారం వచ్చిందంటే స్వామివారి ని దర్శించుకునే దుకు లక్షల్లో క్యూ కడుతున్నారు. ఇది అదనుగా దొంగలు సాంప్రదాయ దుస్తులతో యాత్రికులలో కలిసిపోయి వారితో ప్రదక్షిణలు చేస్తూ మాట కలిపి రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశంలో బ్యాగులు, సెల్ ఫోన్లు ఒంటిపై ఉన్న బంగారాలను దోచేస్తున్నారు. శనివారం తాడే పల్లిగూడెం చెందిన బి.నాగజ్యోతి ప్రదక్షిణలు చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు బ్యాగును దొంగలించారు అందులో 27 వేల ఆండ్రాయిడ్ సెల్ ఫోన్. 3 వేలు నగదు ఏటిఎం కార్డు ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా చెందిన బి.మణికంఠ దంపతులు ప్రదక్షణచేస్తుండగా మెడలో ఉన్న నాలుగు కాసుల నల్లపూసల తాడును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. సీతానగరం మండలానికి చెందిన పేపకాయల సుబ్రహ్మణ్యం దంపతులు మోటార్ సైకిల్ పై స్వామివారి దర్శనానికి వచ్చారు. వారు పార్కింగ్లో మోటార్‌సైకిల్ పెట్టి స్వామివారి దర్శనానికి వెళ్లారు. అనంతరం తిరిగి వచ్చేసరికి వారి మోటార్ సైకిల్ లేకపోవడంతో పార్కింగ్ చేసుకుని డబ్బులు వసూలు చేసుకుని వ్యక్తిని అడగగా మాకు సంబంధం లేదు దేవస్థానం అధికారులు సంబంధించింది అంటూ పొంతనలేని సమాధానం చెప్పాడు. బాధితులు ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేశారు. ఇదే తరహాలో ప్రతి వారం పర్సులు సెల్ ఫోన్లు, మోటార్ సైకిల్ ల చోరీ అవుతున్నా దేవస్థాన అధికారులు ఎటు వంటి చర్యలు చేపట్టడంలేదని యాత్రికులు మండిపడుతున్నారు. ఆత్రేయపురం పోలీస్ స్టేషనుకు వచ్చి ఫిర్యాదు చేసి తిరిగి వయనం అవుతున్నారు. గతంలో పోలీసు బందోబస్తు ప్రతిష్టంగా చేపట్టేవారు. కానీ ఇప్పుడు ఆల య అధికా రులు ప్రయివేటు సంస్థ బౌన్స ర్లను ఏర్పాటు చేసుకుని వారందరినీ క్యూ లైన్ వద్ద ఉంచడంతో బయట ప్రదక్షిణ చేసే యాత్రికులకు భద్రత లేకుండా పోతోంది.

కానరాని సిసి కెమెరాలు

ఆలయం బయట ప్రదక్షిణలు చేసే ప్రదేశంలో సిసి కెమెరాలు లేకపోవడం.. ఉన్నా సరిగ్గా పనిచేయకపోవడం, యాత్రి కులు మండిపడుతున్నారు. ఆలయానికి వచ్చే ఆదాయంపై అధికారులు దృష్టి సారి స్తున్నారు. తప్ప యాత్రిక లకు కల్పిం చవ లసిన సౌక ర్యాలపై దృష్టి సారించక పోవ డంతో తమ విలు వైన వస్తువులను పోగొ ట్టుకుం టున్నామని, ఆల య అధికారులకు ఫిర్యాదు చేసిన వారు పట్టిం చు కోవడం లేదంటూ పలు వురు ఆరోపి స్తున్నారు.

బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం

శనివారం పోలీసు బందోబస్తు ఏర్పా టు చేస్తున్నాం కానీ సిసి కెమె రాలు సరిగా లేక పోవడం, పని చేయ క పోవడం వంటి పరిస్థితుల్లో



ఆలయ డిసికి ఎస్ఐ ఇచ్చిన లేఖ

ఉండడంతో దొంగలను గుర్తించలేక పోతు న్నామని ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. హైటెక్నాలజీ, సాంకేతిక పరి జ్ఞానం ఉన్న సిసి కెమెరాలు ఏర్పాటు చేయా లని ఆలయ డిసి రాజు కిషోర్ కుమార్‌కు టలని ఆలయ డిసి రాజు కిషోర్ కుమార్‌కు ఏర్పాటు చేయాలని రాత పూర్వ కంగా తెలియపరిచాం. పాత నేరస్తుల వివ రాలను సేకరించి వాళ్ళ ఫోన్ నెంబర్ ఆధార ంగా సిగ్నల్ క్యాచ్ చేసి దొం గలను గుర్తించి వారి ని అదుపులో తీసుకుంటు న్నాం. యాత్రికు లు తమ విలువైన వస్తువు లను జాగ్రత్త పరచుకోవాలని మైక్ ద్వారా చెబుతున్నాం.

హోమ్ ఓటింగ్‌కు ఫారమ్-12డి పంపిణీ

ప్రజాశక్తి -అమలాపురం

ఈనెల 18వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఆరు రోజులపాటు హోమ్ ఓటింగ్ కొరకు ఫారం 12-డి ను ఆయా పోలింగ్ కేంద్రాలకు చెందిన బూతు స్థాయి అధికారులు పంపిణీ చేస్తారని కలెక్టర్ హిమాన్షు శుక్లా గుర్తిం పు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధులకు సూచించారు. మే రెండో తేదీ నుండి వారికి ఓం ఓటింగ్ విధానాన్ని అమలు చేస్తారని ఆయన తెలిపారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఏప్రిల్ 30 నాటికి పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వద్ధులు, వితంతువులు, వికలాంగులకు పంపిణీ చేసే ఏప్రిల్ నెల సామాజిక ఫించన్లు లబ్ధిదారులకు ఈనెల 30వ తేదీలోపు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మెర్లపాలెం సర్పంచ్ మెర్ల రాము అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గతేడాది మే 1వ తేదీ కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పింఛన్లను సచివాలయం ఖాతాలో వేసి ఏప్రిల్ 30వ తేదీ లోపే లబ్ధిదారులకు పంపిణీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున గతేడాది మాదిరిగానే ఏప్రిల్ 30వ తేదీలోపు సామాజిక ఫించన్లు పంపిణీ చేసేందుకు , జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ మేరకు రాష్ట్ర ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనాకు వినతిపత్రం పోస్టల్ ద్వారా పంపినట్లు తెలిపారు.

ఘనంగా వీరేశలింగం జయంతి

ప్రజాశక్తి-కొత్తపేట

స్థానిక విద్యా బాల మందిర్ హైస్కూల్లో కందుకూరి వీరేశలింగం పంతులు 176 వ జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆర్.అనురాధ తదితరులు వీరేశలింగం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ వీరేశలింగం పంతులు గొప్ప సంఘసంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. రాజశేఖర చరిత్ర నవల రచించారన్నారు. వివేకవర్ధిని, సతిహితభోధిని పత్రికలు స్థాపించారన్నారు. ఈయన భార్య కందుకూరి రాజ్యలక్ష్మి పేరు మీద ఇప్పటికీ రాజమహేంద్రవరం లో విద్యాసంస్థలు నడుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు బాబ్జీ, శ్రీనివాస, గణేష్ సాయి లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

సీతారామ కల్యాణానికి కొబ్బరి బొండాలతతు అందజేత

ప్రజాశక్తి-మండపేట

భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణ వేడుకలో వినియోగించే కొబ్బరి బొండాలు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట పట్టణం నుంచి మంగళవారం తరలివెళ్లాయి. రంగులద్ది, రంగురాళ్లతో అలంకరించిన బొండాలు సీతారాముల వివాహ వేడుకలో వారి పాదాల చెంత ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. మండపేట పట్టణానికి చెందిన కాజులూరి వెంకట రామారెడ్డి, మహలక్ష్మి దంపతులు గత 24 ఏళ్ల నుంచి కొబ్బరి బొండాలను ప్రత్యేకంగా అలంకరించి స్వామి వారి కళ్యాణా నికి అందజేస్తున్నారు. సుమారు 10 రోజులుగా ప్రత్యేక అలంకరణతో కొబ్బరి బొండా లను తీర్చిదిద్దినట్లు రామారెడ్డి దంపతులు తెలియజేస్తున్నారు.

వెంకన్న ఉత్సవాలపై సమీక్ష

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఈనెల 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరగనున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకొని ప్రాంతీయ సంయుక్త కమిషనర్ విజయ రాజు కళ్యాణ మహోత్సవాల పర్యవేక్షణ అధికారిగా దేవదాయ ధర్మదాయ శాఖ ఆయనను నియమించింది. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన అర్చక బృందంతో కళ్యాణ మహోత్సవాలపై చర్చించారు . అనంతరం ఆలయ డిప్యూటీ కమిషనర్ కమిషనర్ భూపతిరాజు కిషోర్‌కుమార్, జిల్లా సహాయ కమిషనర్ డి. నాగమల్లేశ్వరరావులతో సమావేశం నిర్వహించారు పలు అంశాలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ నివాస్

ఉపాధి కూలీల పెంపునకు చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

ఉపాధి హామీ పథకం పనులకు అనుగుణంగా కూలీల సంఖ్య పెంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ నివాస్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశించిన పనులకు అనుగుణంగా కూలీల సంఖ్య కూడా పెంచాలన్నారు. పంచాయతీలతోపాటు ఆవాసాలలో ఉపాధి పనులు జరిగేలా చూడాలన్నారు. ఉపాధి కూలీలు వడదెబ్బ గురికాకుండా ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే పనులు చేయించాలన్నారు. పని ప్రదేశంలో తాగు నీరు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో పాటు, టెంట్లు వేయాలన్నారు. జిల్లాలో తాగునీరు సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. వేసవి దృష్ట్యా విద్యుత్ సమస్యలు ఎక్కడా ఎదురు కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ డాక్టర్ డి.తిప్పేనాయక్, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డిపిఒ కె.భారతి సౌజన్య, ఎపిఇపిడిసిఎల్ ఇఇ జి.ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఎం.శ్రీనివాసు, కాకినాడ నగర పాలక సంస్థ ఇంజనీర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాజీనామా పత్రాలు చూపుతున్న పటవల వాలంటీర్లు

75 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండలానికి చెందిన నాలుగు సచివాలయాలకు చెందిన 75 మంది వాలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. ఈ మేరకు తాళ్లరేవు-1 సచివాలయంకు చెందిన 13 మంది వలంటీర్లు తమ రాజీనామ పత్రాలను పంచాయతీ కార్యదర్శి నున్న శంకరన్నారాయణకు అందచేశారు. గోవలంక పంచాయతీ నుంచి 18 మంది వాలంటీర్లు పంచాయతీ కార్యదర్శి వల్లి బాబాకు రాజీనామా పత్రాలు అందజేశారు. పటవల పంచాయతీ నుంచి 18 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు.పోలేకురు పంచాయతీ నుంచి 26 మంది వాలంటీర్లు రాజీనామా చేసి ఆయా సచివాలయ, పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు.

నిర్మాణ రంగానికి పూర్వవైభవం

ప్రజాశక్తి - కాకినాడ

ఎంతో మందికి పేద, మధ్యతరగతి వర్గాలకు ఉపాధి కలిగించే భవన నిర్మాణ రంగం ప్రస్తుతం వైసిపి ప్రభుత్వ విధానాల వల్ల కుదేలైపోయిందని, ఈ రంగాన్ని జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ద్వారా పూర్వవైభవాన్ని తీసుకొస్తామని జనసేన పార్టీ కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మంగళవారం కాకినాడలోని ఓ హోటల్లో కన్స్ట్రక్షన్స్ అండ్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, జనసేన పార్టీ కాకినాడ రూరల్ అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు, మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో జరిగిన ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని అందరూ ఆదరించి అత్యధిక సీట్లను అందించారని, అయితే ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని గాలికి వదిలేసి రాష్ట్రంలో వ్యాపార సామ్రాజ్యాన్ని జగన్ మొదలెట్టారన్నారు.

'తోట' పదవిని రద్దు చేయాలి

దళిత ప్రజా సంఘాల డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ, రామచంద్రపురం

శిరోముండనం కేసులోనేరం రుజువు కావడంతో తోట త్రిమూర్తులుకు ఎంఎల్‌సి పదవిని రద్దు చేయాలని దళిత, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. ఈ తీర్పు పట్ల దళిత, ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. నెల రోజులు శిక్షను నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇది చాలా అన్యాయం అని నాయకులు అంటున్నారు. ఒక పక్క శిక్షించినట్లు శిక్షించి అతని పదవికి ఏమాత్రం నష్టం లేకుండా కేవలం 18 నెలల శిక్ష మాత్రమే వేయడాన్ని విమర్శిస్తున్నాయి. తీర్పుపై కాకినాడ ఇంద్ర పాలెం లాకుల వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నాయకుల మాట్లాడారు. ఈ కేసులో దళిత ప్రజా సంఘాల అంతా ఏకమై భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. త్రిమూర్తులకు ఎవరైతే ఎంఎల్‌సి పదవి ఇచ్చి ఎంఎల్ఎ టికెట్ ఇచ్చారో వాటిని వెంటనే రద్దుచేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా సీనియర్ దళిత నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు, బచ్చుల కామేశ్వరరావు, పెయ్యల పావన్ ప్రసాద్, తాడి బాబ్జి, భయ్యాకుమార్, కెఎస్.శ్రీనివాస్, కె.సింహాచలం, జి.బేబిరాణి, మలకా రమణ, సిహెచ్.పద్మ, కె.సత్తిరాజు, కొండేపూడి ఉదయ్ కుమార్, తాడి ప్రసాద్, నీలకంఠం, కొంకి రవి, జగడం రవి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న దళిత, ప్రజా సంఘాల నాయకులు

తీర్పుపై దళిత సంఘాల హర్షం

ప్రజాశక్తి - రామచంద్రపురం

శిరోముండనం కేసులో తీర్పుపై దళిత ఐక్యవేదిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమవేశంలో వేదిక నాయకులు మాట్లాడారు. అధికార పార్టీలను అడ్డుపెట్టుకుని 28 ఏళ్ల పాటు కేసును సాగదీశారన్నారు. బాధితులకు ఇప్పటికీ సరైన న్యాయం జరగలేదన్నారు. శిరోమండనం జరిగిన కొత్తలో ప్రభుత్వాలు తలో రూ.లక్ష ఆర్థిక సాయం అందించి చేతులు దులుపుకున్నాయన్నారు. బాధితులకు ఐదు ఎకరాల పొలం, రూ.లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందించాలని పలుమార్లు కోరినా న్యాయం జరుగలేదన్నారు. నేటికీ వారంతా నిరుపేదలగానే ఉండిపోయారన్నారు. తుది తీర్పు వచ్చేసరికి బాధితుల్లో ఒకరు మృతి చెందడం విచారకరమన్నారు. కోర్టు తీర్పునకు నైతిక బాధ్యత వహించి ఎంఎల్‌సి పదవికి తోట త్రిమూర్తులు వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. నిందితులకు పార్టీ టికెట్లు ఇవ్వరాదని ఎన్నికల నిబంధనను వైసిపి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఈసమావేశంలో నాయకులు గుబ్బల శ్రీనివాసరావు, రేవు నాగేశ్వరరావు, వెంటపల్లి రామకష్ణ,న్యూ డెమోక్రసీ నాయకులు జనిపెల్ల సత్తిబాబు, దడల, వెంకటరమణ, చీకట్ల వెంకటేశ్వరరావు, బి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

విశాఖ కోర్టు తీర్పుతో దళితులకు ఆత్మ గౌరవం దక్కిందని పిడిఎస్‌యు నాయకులు బి.సిద్దు అన్నారు. తీర్పుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. తోట త్రిమూర్తులకు శిక్ష పడటం దళితులకు దక్కిన ఆత్మగౌరవంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ రామచంద్రపురం నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి మాత సుబ్రహ్మణ్యం, ఎస్‌సి, ఎస్‌టి ఫెడరేషన్ అధ్యక్షులు పొల్నాటి ప్రసాద్, ఎస్‌సి, ఎస్‌టి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బుంగరాజు, బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్లు బత్తుల చినబాబు, కొల్లపు కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం శిరో ముండనం కేసులో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులుకు శిక్ష విధించడం ఆత్మ గౌరవ పోరాటానికి దక్కిన విజయం అని పలువురు అంబేడ్కర్ వాదులు హర్షం వ్యక్తం చేశారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక పొలమ్మ చెరువు బుద్ధ పార్కు అవరణలో కోర్టు తీర్పును స్వాగతించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. బొజ్జా తారకం ప్రజా పోరాటాల ఫలితమే ఈ విజయం అన్నారు. ఈ తీర్పు ఆత్మగౌరవ పోరాటాలకు దిక్సూచి అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమాల సుధీర్ చికురుమిల్లి శ్రీనివాస్ శరత్ డప్పు మూర్తి కె వి వి సత్యనారాయణ (కవి) తదితరులు పాల్గొన్నారు.

నైతిక బాధ్యత వహించి త్రిమూర్తులు రాజీనామా చేయాలి

దోషిగా తేలడంతో నైతిక బాధ్యత వహించి ఎంఎల్‌సి పదవికి తోట త్రిమూర్తులు రాజీనామా చేయాలి. నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి. శిరోముండనం కేసులో తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కేసులో నేరస్తులకు విధించిన జైలు శిక్ష తక్కువే. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పార్టీ నుంచి, పదవుల నుంచి తొలగించాలి.

- జనిపెల్ల సత్తిబాబు జిల్లా రైతు కూలీ సంఘం నాయకులు

దళితులకు సరైన న్యాయం జరగలేదు

శిరమండలం కేసులో కోర్టు తీర్పు వెలువడినప్పటికీ కేసులో బాధితులకు సరైన న్యాయం జరగలేదు. 28 ఏళ్లుగా ఈ కేసులో శిక్ష నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించిన తోట త్రిమూర్తులుకు 18 నెలలు మాత్రమే శిక్ష విధించటం పెద్ద విషయం కాదు. దళిత యువకులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదు. అప్పట్లో చంద్రబాబు నాయుడు బాధితులకు న్యాయం చేస్తామని చెప్పినా అది అమలు కాలేదు. **– గుబ్బల శ్రీనివాసరావు, జై భీమ్ దళిత సంఘం**

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత, ఎస్‌పి, జెసి

ఎన్నికల మీడియా సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల మీడియా సెల్‌ను మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎస్‌పి పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్‌తో కలిసి ఆమె మాట్లాడారు. మార్చి 16న కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన సమయం నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో మే 13న పోలింగ్ డేను పురస్కరించుకుని పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఏప్రియల్ 18వ తేదీన రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఏప్రియల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకూ కార్యాలయ పని రోజుల్లో నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఏప్రిల్ 21 ఆదివారం సెలవు రోజున నామినేషన్ల స్వీకరణ ఉండదని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ నామినేషన్లను ఆయా రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్నాహ్నం మూడు గంటల వరకూ స్వీకరిస్తామని ఆయన తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో ఆర్ఒ కార్యాలయం వద్ద 100 మీటర్ల వరకూ 3 వాహనాలను అనుమతిస్తారని, నామినేషన్ వేసే వ్యక్తితో పాటుగా మరో నలుగురిని మాత్రమే ఆర్ఒ ఛాంబర్‌లోకి అనుమతిస్తారని తెలిపారు. నియోజకవర్గాల వారీగా నామినేషన్లను స్వీకరించేందుకు పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఛాంబర్‌లో, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో రాజమండ్రి రూరల్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్, రాజమండ్రి అర్బన్ మున్సిపల్ కమిషనర్ ఛాంబర్, కొవ్వూరు సబ్ కలెక్టర్ ఛాంబర్, రాజానగరం, అనపర్తిలలో ఎంపిడిఒ కార్యాలయం, నిడదవోలు గ్రామ కచేరీలో, గోపాలపురం తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు స్వీకరించేందుకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.నరసింహులు పాల్గొన్నారు.

కాకినాడ రోడ్డులో పొంచి ఉన్న ముప్పు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట - కాకినాడ ప్రధాన రహదారిలో ప్రయాణీకులకు ప్రమాదం పొంచి ఉంది. సామర్లకోట పరిధిలోని పెద్దాపురం మహర్షి సాంబమూర్తి రిజర్వాయర్ ఫిల్టర్ బెడ్ సమీపంలో పంట కాలువను ఆనుకుని ఉన్న కొబ్బరిచెట్టు ఎండిపోయి రోడ్డుపై కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది. నిత్యం ప్రయాణీకులు, వేలాది వాహనాలతో రద్దీగా ఉండే కాకినాడ రహదారిలో పొరపాటున ఈ చెట్టు కూలితే ప్రయాణీకులు గాయపడే అవకాశం ఉంది. దానికి తోడు రోడ్డు మార్జిన్లలో పలువురు చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ చెట్టు కూలితే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే స్పందించి ఆ చెట్టును తొలగించాలని పలువురు కోరుతున్నారు.